ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి
ఆదివారం | 16 ఫిబ్రవరి , 2025 | పేజీలు :08

## వెలగని వీధి దీపాలు-అంధకారంలో కాలనీ



**ప్రజాపక్షం / చందుర్తి:**మండలం లోని మల్యాల గ్రామం లో కోటగడ్డ ప్రాంతంలో గత 15 రోజులుగా వీధి దీపాలు వెలగడం లేదని కాలనీ వాసులు ఆవేదన చెందుతున్నారు.విద్యుత్ దీపాలు వెలగక పోవడంతో ప్రతి రోజు కాలనీ అంధకారంలో ఉంటోందని రాత్రి వేళల్లో బయటకు వెళ్ళాలంటే ఇబ్బందిగా ఉందని అన్నారు. చీకట్లో కుక్కలు ద్విచక్ర వాహనాలను వెంబడిస్తున్నాయని దాని వల్ల ప్రమాదాలు జరుగుతాయని,విద్యుత్ దీపాలు వెలిగేలా చర్యలు తీసుకోవాలని గ్రామ పంచాయితి సిబ్బందికి సమాచారం పట్టించకున్న పాపాన పోలేదని ఆరోపించారు.గ్రామ పంచాయితి పాలకవర్గం లేకపోవడం వల్ల గ్రామంలో ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని ,పాలకవర్గం ఉంటే సమస్యలు త్వరితగతిన పూర్తి అయ్యేవని అన్నారు.ఇప్పటికైన సంబందిత అధికారులు స్పందించి విద్యుత్ దీపాలు వెలిగే చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## యుజిసి నూతన ప్రతిపాదనలు
# ప్రజాస్వామ్యానికి ప్రమాదం

*ముందస్తు అడ్మిషన్లు చేస్తున్న ప్రైవేట్ కార్పోరేట్ విద్యాసంస్థలపై చర్యలేవీ?
*రాష్ట్రాల హక్కులను కాలరాస్తున్న బిజెపి
* ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠరెడ్డి

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:**తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేట్ కార్పోరేట్ విద్యాసంస్థలు ముందస్తు అడ్మిషన్లు చేస్తే ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆయా విద్యాసంస్థలపై ప్రత్యక్ష దాడులు చేస్తామని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠరెడ్డి హెచ్చరించారు. శనివారం కరీంనగర్‌లోని బద్దం ఎల్లారెడ్డి భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మణికంఠరెడ్డి మాట్లాడారు. యుజిసి నూతన ప్రతిపాదనలు యూనివర్సిటీలను నిర్వీర్యం చేసే విధంగా ఉన్నాయన్నారు. రాష్ట్రాల హక్కులను కాలరాస్తూ యూనివర్సిటీల స్వయం ప్రతిపత్తిని దెబ్బతీస్తున్న బిజెపి ప్రభుత్వంపై తిరగబడాలన్నారు. తెలంగాణ నుంచి సీఎం రేవంత్‌రెడ్డి బిజెపియేతర ముఖ్యమంత్రులను ఏకం చేసి ఉద్యమించాలని కోరుతూ యుజిసి ప్రతిపాదనలను విద్యార్థులు వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. దేశంలోని వివిధ విశ్వవిద్యాలయాలు, కళాశాలల ఆచార్యుల నియామకాలు, పదోన్నతి కోసం కనీస అర్హతలు, ఉన్నత విద్యలో ప్రమాణాల పరిరక్షణ పేరిట యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యుజిసి) జనవరి 6న ముసాయిదా డ్రాఫ్ట్‌ను విడుదల చేసిందని తెలిపారు. విద్యలో కేంద్ర రాష్ట్రాల అధికారాల విషయంలో రాజ్యాంగంలో స్పష్టం ఉన్నప్పటికీ విరుద్ధంగా ముసాయిదా ప్రతిపాదనలు ఉన్నాయని తెలిపారు. రాష్ట్రాల హక్కులను, నిర్ణయాధికారాన్ని బలహీన పరుస్తూ మొత్తంగా ఫెడరల్ స్ఫూర్తిని ఉల్లంఘిస్తూ రాజ్యాంగ మూల సూత్రాలకు వ్యతిరేకంగా ఉందని మండిపడ్డారు. పూర్తిగా గవర్నర్ చేతిలో విసిల నియామకాలు రాజ్యాంగ విరుద్ధమన్నారు. రాష్ట్రంలో ప్రైవేట్ కార్పోరేట్ విద్యాసంస్థలు వచ్చే విద్యాసంవత్సరానికి ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలలు నిబంధనలు పాటించడం లేదని, అనేక కళాశాలలో కనీస సౌకర్యాలు కల్పించడం లేదని వాపోయారు. డొనేషన్ల వసూళ్లపై ఉన్న శ్రద్ధ ఉన్నత విద్య ప్రమాణాలు పాటించడంపై లేవన్నారు. ఉన్నత విద్యాశాఖాధికారులు పైపైనే తనిఖీలు చేస్తూ అనుమతులు ఇస్తున్నారని, రాష్ట్రంలో వెంటనే విద్యాశాఖకు ప్రత్యేక మంత్రిని నియమించాలని డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మచ్చ రమేష్, నగర కార్యదర్శి మామిడిపల్లి హేమంత్, నగర నాయకులు సందీప్‌రెడ్డి, అరవింద్, మచ్చ పవన్, శ్రావణ్ తదితరులు న్నారు.




## పోస్టాఫీసు భవనం మంజూరు..
# నిధులు ఎక్కడ ?
### ఎంపి సారు మాటలకే పరిమితమా?




**ప్రజాపక్షం/నందిపేట్ :**నందిపేట్ మండల కేంద్రంలో గత కొన్నేళ్ళుగా అద్దె ఇంట్లోకొనసాగుతున్న పోస్టాఫీసుకు నూతన భవనం మంజూరు చేస్తు కేంద్రమంత్రి ఉత్తర్వులు జారీచేసినట్టు నిజామాబాద్ ఎంపి దర్మపురి అరవింద్ ఎప్పుడో చెప్పారు. నిధులు జాడ లేదని ఇది మాటలకే పరిమితం అయిందా అని నందిపేట్ వాసులు ప్రశ్నిస్తున్నారు. ఇన్నాళ్లు అద్దె ఇంట్లోనే పోస్టాఫీసు కొనసాగుతుంది. భవన నిర్మాణానికి అవసరమైన స్తలాన్ని గ్రామాభివృద్ధి కమిటి, రెవెన్యూ అధికారులు ఎప్పుడో కేటాయించారు. దీని గురించి పట్టించుకొనే వారు కరువయ్యారు. ప్రజాప్రతినిధుల దృష్టికి గ్రామ పెద్దలు ఎన్నో సార్లు విన్నవించినా ఫలితం కానరాలేదు. ఈ భవన నిర్మాణం గురించి గ్రామ పెద్దలు, నాయకులు నిజామాబాద్ ఎంపి ధర్మపురి అరవింద్ దృష్టికి తీసుకుపోగా ఆయన కేంద్రమంత్రికి విన్నవించి మంజూరు పత్రం కూడా గ్రామస్తులకు అందజేశారు. రోజులు గడుస్తున్నా నిదుల జాడ లేదు. ఎంపి సారు ఈ భవన నిర్మాణానికి అవసరమైనన్ని నిధులు మంజూరు చేయించి తొందరగా పనులు ప్రారంభించాలని గ్రామాభివృద్ది కమిటి, గ్రామస్తులు కోరుతున్నారు. నిధుల కోసం ఎదురుచూస్తున్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైశామ్యలు పక్కనపెట్టి
# పార్టీ గెలుపు కోసం పనిచేయాలి..



**ప్రజాపక్షం/ఖానాపూర్:**ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలని ఎమ్మెల్యే వేద్మ బొజ్జు పటేల్ అన్నారు.స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన పార్టీ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ,సంవత్సర కాలంలో నియోజకవర్గానికి 400 కోట్ల నిధులతో అభివృద్ధి పనులు,జరిపిస్తున్నాం.ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించుకోవడమే మా బాధ్యత అని 15000 ఓటర్లు ఉన్న నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసేలా చూడాలని అన్నారు.రెండు లక్షల రుణం ఉన్న రైతులకు రుణ మాపి చేశామని,మూడు ఎకరాల భూమి ఉన్న రైతులకు రైతు భరోసా వస్తుందని,బడాబాబులకు,వెత్తెం దారులకు రైతు బంధుతో బిఆర్ఎస్ జేబులు నింపిందని అని అన్నారు.అదేవిధంగా ఇటీవల పట్టణంలో జరిగిన అబ్దుల్ కలాం విగ్రహం ఏర్పాటు విషయంలో ఏలాంటి రాజకీయాలు లేవని నేను ఏ ఒక్కరి వ్యక్తిని కాదు.పార్టీలకు మతాలకు అతీతంగా పనిచేసే వ్యక్తిని ఎవరో ఒకరు చేసిన తప్పిదానికి అందర్నీ అనడం లేదు అని ఒక్క వ్యక్తిని అంటే అది ముస్లిం సమాజం అందరినీ అన్నట్టు ప్రచారం చేయడం సబముకాదని,తప్పు చేసిన వారికి కచ్చితంగా శిక్ష పడుతుంది అని అన్నారు.నేను సెక్యూలర్ వాదిని నాకు నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యం అని అన్నారు.పార్టీల గ్రూప్ రాజకీయాలకు,కోవర్ట్ లకి స్థానం లేదు అని పార్టీ కోసం పని చేసేవారికి సరైనం లేదు అని పార్టీ కోసం పని చేసేవారికి సరైన ప్రాధాన్యత ఉంటుందని అన్నారు.పార్టీలో ఎవరైనా కోవర్ట్ లు ఉంటే ఇప్పుడే పక్కకు తప్పుకోవాలని,లేదు అంటే తను తీసుకునె క్రమశిక్షణ చర్యలకు బాధ్యులవుతారని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దయానంద్,స్వప్నల్ రెడ్డి,రాజురా సత్యం,రమేష్,ఖానాపూర్,కడెం,పెంబి,దస్తురాబాద్,మండలలకు చెందిన నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## పక్కా కార్యాచరణతో మాదకద్రవ్యాల నియంత్రణ
### * కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి:** జిల్లాలో మాదక ద్రవ్యాల నియంత్రణకు పక్కా కార్యాచరణ అమలు చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో మాదక ద్రవ్యాల, డ్రగ్స్ నియంత్రణ కోసం చేపట్టిన చర్యలపై ఎస్పీ అఖిల్ మహాజన్‌తో కలిసి సంబంధిత అధికారులతో జిల్లా స్థాయి నార్కోటిక్ కంట్రోల్ సమావేశాన్ని కలెక్టర్ శనివారం నిర్వహించారు. జిల్లా నార్కోటిక్ కంట్రోల్ సమావేశంలో జిల్లాలో నమోదు అవుతున్న ఎన్‌డిపిఎస్ కేసులు, గంజాయి సాగు నివారణ చర్యలు, మాదక ద్రవ్యాల వాడకం నియంత్రణ చర్యలు మాదక ద్రవ్యాల నివారణ కోసం శాఖల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాలపై విస్తృత ప్రచారం వంటి పలు అంశాలపా చర్చించారు. మన జిల్లాలో గంజాయి పరీక్షలు నిర్వహించేందుకు అవసరమైన కిట్లు అందుబాటులో ఉన్నాయని, డ్రంక్ డ్రైవ్ తరహాలో గంజాయి కిట్లతో తనిఖీలు చేస్తున్నామని, గంజాయి పాజిటివ్ వచ్చిన వారి నుండి సరఫరా దారులను పట్టుకుంటున్నామని గంజాయి రహిత జిల్లాగా సిరిసిల్ల మార్చే క్రమంలో అందరూ భాగస్వామ్యం కావాలని అన్నారు. ఈ సమావేశంలో వేములవాడ ఆర్డీవో రాజేశ్వర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి రజిత, డ్రగ్ ఇన్స్పెక్టర్ భవానీ, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్‌కు సన్మానం



**ప్రజాపక్ష/సుల్తానాబాద్:**సుల్తానాబాద్ మున్సిపల్ కమిషనర్ గా పదవీ బాధ్యతలు చెప్పటిన మహమ్మద్ నియజ్ ను భారత రాష్ట్ర సమితి నాయకులు సుల్తానాబాద్ పట్టణ 1 వార్డ్ మాజీ కౌన్సిలర్ మమత సంపత్ 11 వార్డ్ మాజీ కౌన్సిలర్ రెవెల్లి తిరుపతి లు ఘనంగా సన్మానించారు.

## జగిత్యాలలో బూత్ ఇన్‌చార్జ్ వర్క్ షాప్



**ప్రజాపక్షం/జగిత్యాలటౌన్:** బీజెపి జగిత్యాల నియోజకవర్గ గ్రాడ్యుయేట్, టీచర్స్ ఎంఎల్‌సి బూత్ ఇంచార్జ్ వర్క్ షాప్ శనివారం నిర్వహించారు. బీజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు, జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జ్ డా .బోగ శ్రావణి కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు యాదగిరి బాబు, గ్రాడ్యుయేట్స్ ఎంఎల్‌సి జిల్లా ఇంచార్జ్ అయ్యన భూమన్న, జిల్లా ప్రభారి రంజిత్ మోహన్, పాల్గొన్నారు

## పులిహోర ప్యాకింగ్ యంత్రం అందజేత

**ప్రజాపక్షం/మల్యాల:**జగిత్యాల జిల్లా మల్యాల మండలం ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు ఆంజనేయ స్వామి దేవస్థానంకు సిరిసిల్ల జిల్లా వరదవెల్లి గ్రామానికి చెందిన పిచర శ్రీ హర్ష రాజ్యలక్ష్మీ దంపతులు శనివారం రోజున పులిహోర ప్యాకింగ్ మెషీన్‌ను అందజేశారు. పులిహోర యంత్రానికి అర్చకులు పూజలు నిర్వహించి ప్రారంభించారు. అనంతరం పులిహోర మెషీన్‌తో పులిహోర ప్యాకింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఒ కృష్ణప్రసాద్, పర్యవేక్షకులు చంద్రశేఖర్, హరి హర నాథ్, ప్రధాన అర్చకుడు కపింధర్, ప్రసాదం తయారీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఎన్ హెచ్ ఆర్‌సి అధ్యక్షుడిగా సత్యనారాయణ

**ప్రజాపక్షం/జగిత్యాలటౌన్:**జాతీయ మానవ హక్కుల కమిటీ(ఎన్‌హెచ్‌ఆర్‌సి) జగిత్యాల పట్టణ అధ్యక్షులుగా గుగ్గిల్ల సత్యనారాయణను నియమిస్తు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ల భద్రయ్య, ఉత్తర్వులను జారీచేసినట్లు జిల్లా అధ్యక్షులు కాసారపు శ్రీనివాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శి చేకూట శేఖర్ తెలిపారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ పేద ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా బలమైన లీగల్ ప్రోసిజర్‌తో ఏర్పాడిన జాతీయ మానవ హక్కుల కమిటీ ని జిల్లా వ్యాప్తంగా బలోపేతం చేయాలని వారు ఆదేశించారు. ఈ సందర్బంగా సత్యనారాయణ మాట్లాడుతూ తానపై నమ్మకంతో ఇచ్చిన బాధ్యతలను నీతి నిజాయితీతో నిర్వర్తిసామని తెలిపారు. రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జిల్లా ప్రదాన కార్యదర్శి చే కూట శేఖర్, జిల్లా ఉపాధ్యక్షులు నేరెళ్ల శ్రీనివాస్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్నకు న్యాంతబాద్ జనార్దన్ మద్దతు



**ప్రజాపక్షం/కరీంనగర్:**కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి న్యాంతబాద్ జనార్ధన్ నామినేషన్ వేయగా అది కొన్ని సాంకేతిక కారణాలతో రిజెక్ట్ కావడంతో ఆయన శనివారం కరీంనగర్‌లో ప్రసన్న హరికృష్ణను వారి ఎన్నికల కార్యాలయంలో కలిసి తన సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సంధర్బంగా విద్యా వ్యాపారులకు ఈ ఎన్నికలు గుణపాఠం కావాలనే లక్ష్యంతో తన మద్దతు ఇస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ ఎన్నికల వార్ వన్‌సైడ్ కావాలని పట్టభద్రులు, మేధావులు, ఉద్యోగులు, నిరుద్యోగ యువత హరికృష్ణకు అండగా నిలిచి ఆయన గెలుపుకు శక్తివంచన లేకుండా కృషి చేయాలని కోరారు. పట్టభద్రుల, నిరుద్యోగుల, ఉద్యోగుల సమస్యల పట్ల ప్రసన్న హరికృష్ణకు పూర్తి అవగాహన ఉందన్నారు. పట్టభద్రులు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల కలత చెంది 19 సంవత్సరాల ప్రభుత్వ ఉద్యోగ జీవితానికి రాజీనామా చేసి ఈ ఎన్నికల్లో ముందుకు వచ్చిన ప్రసన్న హరికృష్ణకు అండగా నిలవాల్సిన సమయమన్నారు. ఆయన గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.

## ఎన్నికల్లో ఆర్యవైశ్యులకు ప్రాతినిధ్యం కల్పించాలని ఎమ్మెల్యేకు వినతి



**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :**రాబోయే స్థానిక సంస్థలు, మున్సిపల్ ఎన్నికల్లో అవకాశమున్నచోట ఆర్య వైశ్యులకు ప్రాతినిధ్యం కల్పించాలని పెద్దపల్లి జిల్లా ఆర్యవైశ్య మహా సభ జిల్లా అధ్యక్షులు నలుమాసు ప్రభాకర్ ఆధ్వర్యంలో ఆర్యవైశ్యులు శివ పల్లి గ్రామంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శనివారం ఎమ్మెల్యే విజయ రమణారావు ను కలసి వినతి పత్రం అందజేశారు.అలాగే పెద్దపల్లి జిల్లాలో ఆర్యవైశ్య భవనం నిర్మాణం కొరకు రెండు ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించాలని ఎమ్మెల్యే కు విన్నపించారు.అనంతరం ఆర్యవైశ్యులు పెద్దపెల్లి ఎమ్మెల్యే విజయ రమణారావును శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పెద్దపెల్లి జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు నలుమాసు ప్రభాకర్ , గౌరవాధ్యక్షులు కోలేటి రమేష్ , జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లంకి లింగమూర్తి , జిల్లా కోశాధికారి ఎల్లంకి రాజేందర్ , స్టేట్ కౌన్సిల్ సభ్యులు కొమురవెల్లి రాజేందర్, ఎల్లంకి రాజేశం, ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు కొమురవెల్లి భాస్కర్ , కొమురవెల్లి రామ్మూర్తి , పల్లా సురేష్ , పల్లా అనిల్. తోడుపునూరి రాజేంద్రప్రసాద్ , నాగమల్ల ప్రశాంత్ , పుల్లూరి రమేష్ , సిరిపురం రమేష్ , పల్ల అశోక్ ,పల్ల శరత్ , బాదం ఉమా శంకర్ , సంతోష్ లతోపాటు పలువురు పాల్గొన్నారు.

## అధికారికంగా సేవాలాల్ వేడుకలు

### మాజీ మేయర్ సర్దార్ రవీందర్‌సింగ్



**ప్రజాపక్షం/కొత్తపల్లి:**బంజారా ప్రజల ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్ డిమాండ్ చేశారు. కొత్తపల్లి మండలం చింతకుంటలోని శాంతినగర్ సేవాగాడ్ గుట్టపై సేవాలాల్ జయంతి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో భోగ్బండార్ శనివారం ఘనంగా నిర్వహించారు. హాజరైన రవీందర్‌సింగ్ మాట్లాడుతూ అడవిబిడ్డల ప్రత్యేకమైన ప్రకృతి ఆరాధన, ఆధ్యాత్మిక దృక్పథం, సామాజిక సాంస్కృతిక జీవన విధానాన్ని కాపాడడం కోసం సేవాలాల్ చేసిన కృషి గొప్పదని కొనియాడారు. తన ప్రజలను బయటి సమాజం నుంచి అనుక్షణం రక్షించుకునే దిశగా సంత్ సేవాలాల్ మహారాజ్ జీవితాంతం పోరాటం సాగించారని గుర్తు చేశారు. కార్యక్రమంలో కొత్తపెల్లి మండల వైస్ ఎంపిపి తిరుపతి నాయక్, ఆలయ నిర్మాణ కమిటీ అధ్యక్షుడు మోహన్ నాయక్, కాంగ్రెస్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు శ్రావణ్ నాయక్, బిజెపి నాయకులు సదానందం నాయక్, పూజారి భాస్కర్ నాయక్, గోపి నాయక్, ఆలయ నిర్మాణ కమిటీ నాయకురాలు దశమి బాయ్, డిటివో చంద్రు నాయక్, సరోజన, జీవన్ నాయక్, అంబిబాయ్ ,శ్రీనివాస్, మోహన్, రవి, సంతోష్, సతీష్, మైపాల్ తదితరులున్నారు.

## ఉచిత మెగా వైద్య శిబిరానికి భారీ స్పందన

### జమాతే ఇస్లామి పట్టణ అధ్యక్షుడు అబ్దుల్ హై జావిద్



**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :**జమాతే ఇస్లామీ హింద్, పెద్దపల్లి యూనిట్ ఆధ్వర్యంలో శనివారం ఫారాన్ కాంప్లెక్స్ లో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి భారీ స్పందన లభించిందని పెద్దపల్లి పట్టణ అధ్యక్షులు అబ్దుల్ హై జావీద్ అన్నారు.లయన్స్ క్లబ్ విజన్ కేర్ వ్యవస్థాపక అధ్యక్షులు పూదరి దత్తాగౌడ్ సహకారంతో ఫార్చున్ మెడ్ కేర్ ఆసుపత్రి ,న్యూ పల్స్ ఆసుపత్రి,శరత్ మ్యాక్సీ విజన్ వారి సౌజన్యం నిర్వహించామన్నారు. కార్డియాలజిస్ట్ (హృదయ సంబంధిత చికిత్స) విభాగంలో 152 మంది పరీక్షలు, జనరల్ మెడిసిన్ (సాధారణ ఆరోగ్య ససమస్యలు)విభాగంలో 123 మందికి ఆర్థోపెడిషియన్ (ఎముకలు & కీళ్ల సమస్యలు)విభాగంలో 52 మందికికంటి పరీక్షలు 134 మందికిడెంటల్ సర్జన్ (పళ్లు & నోటి సంబంధిత చికిత్స) విభాగంలో 67 మందికి,పీడియాట్రీషియన్ (శిశువుల & పిల్లల ఆరోగ్య సేవలు) విభాగంలో 54 మందికి గైనకాలజిస్ట్ (మహిళల ఆరోగ్య సేవలు) విభాగం లో 72 మందికి మొత్తం సుమారు 450 మందికి పరీక్షలు చేసి తగు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు పా ల్గొని డాక్టర్ల బృందానికి శాలువలతో సత్కరించారు.ఈ కా ర్యక్రమంలో మాజీ జడ్పీటీసీ గోపగోని సారయ్య గౌ డ్,సయ్యద్ మస్రత్,మొహమ్మద్ ఖాలీమోద్దీన్, జావీద్ అలీ అజ్మీ,డాక్టర్ల బృందం డా.జునైద్ పిల్లల వైద్య నిపుణు లు ,డా.రుహి,డా.ఫహాద్,డా.రాజ్ కుమార్, ఫార్చ్యూన్ మెడ్ కేర్‌ఆసుపత్రి క్యాంపుఇంచార్జి గజవెల్లి గణేష్ పాల్గొన్నా రు.

## పిఏసిఎస్ పదవీ కాలం పొడగింపుకు కృతజ్ఞతలు

### జగిత్యాల నియోజవర్గ పిఎసిఎస్ చైర్మన్లు

**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** తెలంగాణ రాష్ట్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పాలక వర్గాన్ని 6 నెలలు పొడగిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారి చేసినందుకుగాను శనివారం రోజున జగిత్యాల నియోజకవర్గంలోని సహకార సంఘాల తరపున తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఏనముల రేవంత్ రెడ్డి, సహకార శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వర్ రావు, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్, జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్, ఎమ్మెల్సీ టి.జీవన్ రెడ్డి గారికి మా జగిత్యాల నియోజకవర్గంలోని సహకార సంఘాల తరపున కృతజ్ఞతలు తెలియజేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో జగిత్యాల నియోజవర్గ పాక్స్ చైర్మన్లులుపత్తిరెడ్డి మహిపాల్ రెడ్డి, రామ్ చందర్ రావు, సందీప్ రావు, మల్లారెడ్డి, రాజలింగం, నర్సింహా రెడ్డి, దీటి రాజి రెడ్డి, గురునాతం మల్లారెడ్డి, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## సహకార పాలకవర్గాల పదవీకాలం పొడిగింపుపై హర్షం

### ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన పిఏసిఎస్ చైర్మన్లు

**ప్రజాపక్షం/గంగాధర:**సహకార సంఘాల పదవీకాలం మరో ఆరు నెలలు పొడిగిస్తూ తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం పట్ల ప్యాక్స్ చైర్మన్లు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు గంగాధర, కురిక్యాల పిఏసిఎస్ చైర్మన్లు దూలం బాలగౌడ్, వెలిచాల తిరుమల్‌రావులు శనివారం కరీంనగర్‌లోని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం నివాసంలో కలిసి ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సంధర్బంగా ప్యాక్స్ చైర్మన్లు మాట్లాడుతూ తమ పాలకవర్గాల పదవీకాలం పొడిగింపుపై ప్రత్యేక చొరవ చూపిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్‌లకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో పిఏసిఎస్ గంగాధర వైస్ చైర్మన్ వేముల భాస్కర్, డైరెక్టర్‌లు బెజ్జంకి కళ్యాణ్, ఆకుల అంజయ్య, జారతి జమున సత్తయ్య, సిఒరమేష్ తదితరులున్నారు.

## డిజె యూనియన్ అధ్యక్షుడిగా మర్రి ఐలయ్య ఎన్నిక

**ప్రజాపక్షం/చిగురుమామిడి:**చిగురుమామిడి మండలం డిజె యూనియన్ అధ్యక్షుడిగా ముల్కనూర్ గ్రామానికి చెందిన మర్రి ఐలయ్య శనివారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా చెరుకు శ్రీకాంత్ (చిగురుమామిడి), కోశాధికారిగా బొల్లరాజు (సుందరగిరి) ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. కార్యవర్గ సభ్యులుగా బండి రంజిత్, గందె అనిల్, ఎండి సాదిక్, అజయ్, విక్కీ, హరీష్, అంజి, భరత్, బండి ప్రశాంత్, శ్రీకాంత్, సంతోష్, శ్రీధర్, నరేష్, సతీష్, ఉదయ్, భరత్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సంధర్బంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు మర్రి ఐలయ్య మాట్లాడుతూ పెళ్లి, ఇతర శుభకార్యాలకు అన్ని వర్గాల ప్రజలకు వారి ఆర్థిక స్థితిగతులను దృష్టిలో పెట్టుకుని ధరలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఏకగ్రీవంగా ఎన్నుకున్న డిజె యూనియన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## మోరపెల్లి ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి ఎల్లవేళలా సహకారం

**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మెరపెల్లి గ్రామానికి ఆ ఊర్లో చదువుకొని ఉన్నత స్థానంలో అమెరికాలో సెటిల్ అయినటువంటి ఎన్నారైలు బేతి గోపాల్ రెడ్డి, గంగా వారి కుటుంబ సభ్యులు ఉదయ్ అగ్రికల్చర్ ప్రొఫెసర్ శనివారం రోజున మెరపెల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరిసరాలను సందర్శించగా పాఠశాల అభివృద్ధికి కావలసినటువంటి సదుపాయాలను ఈ పాఠశాల పూర్వ విద్యార్థులుగా తమ సహాయ సహకారాలు అందిస్తూ పాఠశాల అభివృద్ధిలో వెన్నంటి ఉంటామని హామీ ఇచ్చారు. అలాగే పాఠశాల పరిసరాలలో చెట్లు చాలా బాగున్నాయనీ, పిల్లలు యొక్క చదువు నేటి కాంపిటీటివ్ సొసైటీకి అనుగుణంగా కొనసాగుతుందనీ అలాగే పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు స్టడీ చైర్స్, స్టడీ పాడ్స్ డొనేషన్, పాఠశాలకు ఐఎఫ్బి పానెల్ కు కావలసినటువంటి ఇంటర్నెట్ సదుపాయం ఒక సంవత్సరం మొత్తం సమకూరుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, గామస్తులు, పాల్గొన్నారు.

## ఘనంగా సేవాలాల్ జయంతి



**ప్రజాపక్షం/రామగుండం :** శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి వేడుకలను శనివారం రామగుండం నగరపాలక 20వ డివిజన్‌లోని ఎస్.టి.కాలనీలో తండావాసులు ఘనంగా జరుపుకున్నారు. సేవాలాల్ చిత్రపటానికి పూలమాల వేసి ఆయన సేవలు కొనియాడారు. తండావాసులకు మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో బదావత్ వాగునాయక్, సురేష్, తిరుపతి, రాము, గంగయ్య, చింటూ, తండా యువకులు పాల్గొన్నారు.

## ఈనెల 20న చలో హైదరాబాద్

**ప్రజాపక్షం/రామగుండం :** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 20న చేపట్టనున్న ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి కొల్లూరి మల్లేష్ కోరారు. శనివారం రామగుండంలోని అంబేద్కర్‌చౌక్ వద్ద కార్యక్రమం గోడపత్రికలను ఆవిష్కరించారు. ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన 420 వాగ్ధానాలు, 6 గ్యారంటీల పథకాలను అమలు చేయాలని కోరుతూ చేపట్టనున్న భారీ ప్రదర్శన, సభకు ప్రజలు పెద్ద ఎత్తున హాజరు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొంతు ఆనంద్, ఆరుముళ్ల తిరుపతి, సమ్మెట తిరుపతి, ఇ.తిరుపతి, కృష్ణ, కె.పోచం, రామన్న, మొండయ్య, టి.రాయమల్లు, భూమయ్యలు పాల్గొన్నారు.

## నివాళి




**ప్రజాపక్షం/చందుర్తి :** మెదక్ జిల్లా లో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదం లో మరణించిన సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు రమేష్ నాయక్ , శ్రీనివాస్ లకు మండల కేంద్రంలోని విద్యావనరుల కేంద్రంలో స్థానిక సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు బోజనవిరామ సమయంలో ఘన నివాళి అర్పించారు.చనిపోయిన వారి కుటుంబాలకు రూపాయలు 20 లక్షలు ఎక్స్‌గ్రేషియో చెల్లించాలని మండల సమగ్ర శిక్ష అభియాన్ జేఏసి అధ్యక్షులు దేవరాజు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వినయ్ కుమార్,తిరుపతి,జ్యో తికు మార్, కల్పన, మంజుల,అమిన,జ్యోతి,అమృతపాల్గొన్నారు

# ఎంఎల్‌సి పోలింగ్ విధులపై సంపూర్ణ అవగాహన

**ప్రజాపక్షం/జగిత్యాలటౌన్:** నిజమాబాద్ కరీంనగర్, మెదక్ , ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలతో కూడిన ఉపాధ్యాయ పట్టభద్రుల శాసన మండలి ఎన్నికలకు సంబంధించి పోలింగ్ ప్రక్రియ పై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ నోడల్ అధికారులకు సూచించారు. ఎలాంటి సందేహాలు ఉన్నా శిక్షణ తరగతుల్లో మాస్టర్ ట్రైనర్లను అడిగి నివృత్తి చేసుకోవాలని హితవు పలికారు. జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు జిల్లాలోని ప్రిసైడింగ్ అధికారులు, ఓపీఓలకు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో శనివారం మొదటి విడత శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, నిబంధనలకు సంబంధించిన ప్రతి ఒక్క అంశాన్ని తెలుసుకోవాలని సూచించారు. ప్రధానంగా పార్లమెంట్ ఎన్నికలతో పోలిస్తే శాసన మండలి ఎన్నికల పోలింగ్ ప్రక్రియ కొంత భిన్నంగా ఉంటుందని తెలిపారు. 27వ తేదిన ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ సమయం ఉంటుందని గడువులోపు పోలింగ్ కేంద్రం పరిధిలో క్యూలైన్‌లో ఉన్న వారికి టోకెన్ నెంబర్లు అందించి ఓటింగ్ చేయించాలని ఆదేశించారు.

ఈనెల 26వ తేదిన ఉదయం 8 గంటలకు ప్రిసైడింగ్ అధికారులు తమ బృందంతో డిస్ట్రిబ్యూషన్ సెంటర్లకు చేరుకోవాలని సూచించారు. బ్యాలెట్ పేపర్లు , బ్యాలెట్ బాక్సులను పీవోలు తమ పర్యవేక్షణలో ఉంచాలని జాగ్రత్తలు సూచించారు. ఓటర్లు, అభ్యర్థుల ఏజెంట్లు వివిధ అంశాలపై సందేహాలను నివృత్తి చేయాల్సిన బాధ్యత పీవోలదేనని స్పష్టం చేశారు. పోలింగ్ అనంతరం పక్కాగా రికార్డు బుక్కులలో వివరాలను పొందుపరుస్తు నివేదిక తయారు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా పీవోలు, ఏపీవోలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు నిర్వర్తించాల్సిన బాధ్యతలపై మాస్టర్ ట్రైనర్లు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బిఎస్ లత, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు

## సింగరేణి ఎన్‌కౌంటర్‌లో అమరుడు దేవూరి శేషగిరిరావు

**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** సింగరేణి లో మొట్టమొదటి ఎన్ కౌంటర్ లో అమరుడు, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఎఐటియుసి) వ్యవస్థాపకుల్లో ఒకరైన అమరజీవి కామ్రేడ్ దేవూరి శేషగిరిరావు 77వ వర్ధంతి సందర్భంగా శనివారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్ లో జరిగిన వర్ధంతి కార్యక్రమం శేషగిరిరావు చిత్ర పటానికి సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి లు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ సింగరేణి లో ఉద్యోగం కోసం వచ్చిన దేవూరి శేషగిరిరావు ఆనాడు నిజాం నిరంకుశ పాలన లో తీవ్ర నిర్బంధకాండలో ఆనాడు కార్మికులు ఎలాంటి హక్కులు, స్వేచ్ఛ, రక్షణ సౌకర్యాలు లేని దుర్భర పరిస్థితుల్లో, దోపిడీ పీడనకు గురవుతూ బ్రతుకుతున్న చీకటి రోజుల్లో, రోజూ చాలిచాలని జీతాలతో కార్మికుల దుర్భర జీవితాలను చూసి చలించి శేషగిరిరావు కార్మికుల ను చైతన్య పరిచి 1938 లో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ను అజ్ఞాతంగా ఏర్పాటు చేసి కార్మిక వర్గ హక్కుల కోసం ఉద్యమాలు చేయడం వల్ల, ఆ పోరాట ఫలితంగా సింగరేణి లో కాంట్రాక్టు కార్మిక వ్యవస్థ రద్దు అయిందని, కార్మికులందరు పర్మినెంట్ కావడం జరిగిందని వారు పేర్కొన్నారు. భూగర్భ గనుల్లోకి మహిళా కార్మికులను దింపడం రద్దు అయిందని వారు తెలిపారు. 1939 లో శేషగిరిరావు నాయకత్వం లో రహస్యంగా మిలిటెంట్ పోరాటాలను ఉదృతం చేయడం జరిగిందని వార




న్నారు.1942 మే 1 న మేడే నాడు అజ్ఞాతంగా కొత్తగూడెం సమీపంలోని హేమచంద్రాపురం అడవుల్లో మొదటి మహాసభ జరిగిందని, యూనియన్ నాయకత్వాన్ని బహిరంగంగా ప్రకటించారని వారు పేర్కొన్నారు. ముగ్దూం మోహియొద్దిన్ నేతృత్వంలో సర్వదేవబట్ల రామనాథం, దేవూరి శేషగిరిరావు, రాజ్ బహదూర్ గౌర్, మను బోతుల కొంరయ్య, పర్స సత్యనారాయణ, పులిపాక రాజయ్య లతో ఆనాడు యూనియన్ కమిటి ఏర్పాటు అయిందని వారు పేర్కొన్నారు. శేషగిరిరావు మరణించిన వారి ఆశయ సాధన కోసం యూనియన్ మరింత పటిష్టంగా ఉంటూ కార్మికుల వెన్నంటి ఉంటూ అనేక ఉద్యమాలు చేయడం జరుగుతుందని వారు పేర్కొన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి సహాయ కార్యదర్శి రంగు శ్రీను, నాయకులు కన్నం లక్ష్మినారాయణ, ఎం.ఎ.గౌస్, ఎ.వి.ఎస్ ప్రకాశ్, తాళ్ళపెల్లి మల్లయ్య, ఆఫీస్ కార్యదర్శి తొడుపునూరి రమేశ్ కుమార్ తదితరులు పాల్గొని ఆయన చిత్ర పటానికి పూలు వేసి నివాళులు అర్పించారు.

# రైతన్న శ్రేయస్సుకు నిరంతరం కృషి




**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** ప్రభుత్వం పొడిగించిన పదవీకాలంతో రైతన్న శ్రేయస్సుకై నిరంతరం కృషి చేయడం జరుగుతుందని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో తమ పాలకవర్గాలు అందిస్తున్న సేవలను గుర్తించే ప్రభుత్వం మరో ఆరు నెలలు పదవీకాలం పొడిగించిందని పెద్దపల్లి నియోజకవర్గ పరిధిలోని పలువురు సహకార సంఘం చైర్మన్ లు అన్నారు.శనివారం సుల్తానాబాద్ సింగిల్ విండో కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివిధ మండలాలకు చెందిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్లు మాట్లాడుతూ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పదవీకాలం ను ప్రభుత్వం ఆరు నెలలు పొడిగించినందుకుగాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, నాఫ్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్రావు కు, మంత్రులు తుమ్మల నాగేశ్వర రావు, ఉత్తంకుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, ఎంపీ గడ్డం వంశీ , ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు కు, జిల్లాలోని ప్రజాప్రతినిధుల కు కెడీసీసీ పాలక వర్గం పక్షాన, పిఎ సి ఎస్ ల పక్షా న సుల్తానాబాద్ సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, చిన్నకల్వల సింగిల్ విండో చైర్మన్ దేవర్నేని మోహన్ రావు, ఎలిగేడు సింగిల్ విండో చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి, అప్పన్నపేట చైర్మన్ సంపత్, పోత్కపల్లి చైర్మన్ సుమన్ రెడ్డి లు కృతజ్ఞతలు తెలిపారు. రైతన్నలకు సేవ చేయడమే లక్ష్యంగా నిరంతరం కృషి చేయడం జరుగుతుందన్నారు. మేం చేస్తున్న సేవలకు, అభివృద్ధికి ప్రభుత్వం గుర్తించి ఆరు నెలల పదవీకాలంను పొడిగించడం సంతోషమన్నారు, ప్రభుత్వం రైతులకు రుణ మాఫీ చేయడంతో పాటు వారి సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఈవోలు బూరుగు సంతోష్ , వల్ల కొండ రమేష్,, సింగిల్ విండో డైరెక్టర్లు పన్నాల రాములు, ముద్దసాని సురేష్ రెడ్డి , కూకట్ల ఓదెలు, తెలుకుంట్ల సుగుణాకర్ పలువురు పాల్గొన్నారు, అలాగే శివ పల్లి గ్రామం లో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో ఎమ్మెల్యే విజయ రమణారావును సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్ కలిసి సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.

## ప్యాక్స్‌ల పదవీకాలం పొడిగింపు పట్ల హర్షం

**ప్రజాపక్షం/చిగురుమామి:** ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల(పిఏసిఎస్) పాలకవర్గాల పదవీకాలాన్ని ప్రభుత్వం మరో 6 నెలలు పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం పట్ల చిగురుమామిడి సింగిల్‌విండో పాలకవర్గ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. తమ పాలకవర్గాల పదవీకాలం పొడిగింపు నిర్ణయం తీసుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, ప్రత్యేక చొరవ తీసుకున్న మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్‌బాబులకు చిగురుమామిడి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ రమణారెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. హర్షం వ్యక్తం చేసిన వారిలో సింగిల్ విండో వైస్ చైర్మన్ కరివేద మహేందర్ రెడ్డి, డైరెక్టర్లు ముద్రకోల రాజయ్య, చిట్టుమల్ల శ్రీనివాస్, చాడ శ్రీధర్ రెడ్డి, బండి లక్ష్మి , తాళ్లపల్లి తిరుపతి, పోతరవేణి శ్రీనివాస్, కూతురు రవీందర్‌రెడ్డి, అందె స్వామి, లక్ష్మి లున్నారు.

## సిఎంకు కృతజ్ఞతలు తెలిపిన సింగిల్ విండో పాలకవర్గం

**ప్రజాపక్షం/చొప్పదండి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పాలక వర్గాల పదవీకాలాన్ని మరో 6 నెలలు పొడిగించినందుకు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు వెల్మ మల్లారెడ్డి పాలకవర్గ సభ్యులు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్‌రెడ్డికి , వ్యవసాయ సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ నిర్ణయంతో సహకార సంఘాలు రైతులకు మరో ఆరునెలల పాటు సేవలందించే అవకాశం ఏర్పడిందని, ఈ సమయాన్ని సద్వినియోగం చేసుకుని సంఘాన్ని మరింత అభివృద్ధికి తోడ్పడేందుకు కృషి చేస్తామని అధ్యక్షుడు వెల్మ మల్లారెడ్డి తెలిపారు. సహకార సంఘం ఉపాధ్యక్షుడు ముద్దం మహేష్ గౌడ్, పాలక వర్గ సభ్యులు గుర్రం ఆనందరెడ్డి, నాంపల్లి మల్లయ్య, మంగళారపు మల్లారెడ్డి, లంబు రాజిరెడ్డి, కోన్న తిరుపతిరెడ్డి, సత్తు నర్సయ్య, బండారి కొముర య్య, దుర్గం పద్మలు హర్షం వ్యక్తం చేశారు.

## ప్రశ్నించే గొంతుకలు మండలికి

**ప్రజాపక్షం/అంతర్గాం :** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలంలోని మూర్మూర్‌లో బిజెపి ఆధ్వర్యంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం కార్యక్రమాన్ని శనివారం నిర్వహించినట్లు బిజెపి మండల అధ్యక్షుడు బోడకుంట సుభాష్ తెలిపారు. నిరుద్యోగుల సమస్యలపై గళం విప్పాలంటే చిన్నమయిల్ అంజిరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. అంతర్గాం మండలంలో 549 ఓట్లు ఉన్నాయని, మూర్మూర్‌లో గ్రాడ్యుయేట్‌లను కలిసి ఓటు వేయాలని అభ్యర్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మాడ అనిల్‌రెడ్డి, మాడ ప్రభాకర్‌రెడ్డి, అలకుంట మల్లేష్, బాలసాని సత్యం, కొల్లూరి లక్ష్మ ణ్, శాఖపురం కుమార్‌లు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు జరిపితే కఠిన చర్యలు

**ప్రజాపక్షం/అంతర్గాం :** బాల్య వివాహాలను ఎవరైన జరిపితే సంబంధిత వ్యక్తులపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని అంతర్గాం తహసీల్దారు, నోడల్ అధికారి తూము రవీందర్ పటేల్ హెచ్చరించారు. ఈనెల 10న పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం మద్దిర్యాల గ్రామానికి చెందిన మైనర్ బాలికకు వివాహం చేస్తున్నారనే సమాచారం తెలియడంతో బాలిక తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి బాల్య వివాహాన్ని నిలిపివేసినట్లు తహసీల్దార్ తెలిపారు. 1098 చైల్డ్ హెల్ప్‌లైన్‌కు సమాచారం రావడంతో డీసీపీయూ ప్రొటెక్షన్ ఆఫీసర్ కనకరాజు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రమాదేవిలు మద్దిర్యాలకు వెళ్లి బాల్య వివాహం చేయడం చట్ట విరుద్ధమని తెలిపి బాలిక మైనర్ కావడంతో ఆమెను రెస్క్యూ చేసి చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఎదుట హాజరుపర్చినట్లు తెలిపారు. బాలిక తల్లికి కౌన్సిలింగ్ ఇవ్వడంతో తన కుమార్తెకు 18 ఏళ్లు నిండే వరకు వివాహం జరిపించనని హామీ ఇవ్వడంతో బాలికను తల్లికి అప్పగించినట్లు తెలిపారు. ఈ మేరకు శనివారం మరొసారి బాలిక తల్లిదండ్రులను తహసీల్ కార్యాలయానికి పిలిపించి సంబంధితశాఖల అధికారులు కౌన్సిలింగ్ ఇచ్చారు. బాల్య వివాహం జరిపించడం వల్ల బాలికతోపాటు కుటుంబసభ్యులకు కలిగే నష్టాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో డీసీపీయు సభ్యుడు శ్రీనివాస్, సిహెచ్‌ఎన్ సిబ్బంది సంతోష్, కల్పన, సఖి కేంద్రం సిబ్బంది కవిత, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అంజలి, పలువురు అధికారులు పాల్గొన్నారు.

## సేవాలాల్ జయంతి వేడుకలు



**ప్రజాపక్షం/బాన్సువాడ :**బాన్సువాడ పట్టణంలోని రామ్‌రావు మహారాజ్ విగ్రహం వద్ద శనివారం సేవాలాల్ మహారాజ్ జయంతిని పురస్కరించుకొని బంజారా సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు బద్యానాయక్ ఆధ్వర్యంలో సేవాలాల్ చిత్రపటానికి పూల మాలవేసి ఘనంగా జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా బద్యానాయక్ రాథోడ్ మాట్లాడుతూ బంజారాల జీవన అభివృద్ధి కోసం సేవాలాల్ ప్రతి తండాలో భక్తి భావం పెంపొందించేందుకు ఎంతో కృషి చేశారని, సేవాలాల్ ఎన్నో ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలను పర్యటించి ప్రజల జీవన స్థితిగతులను తెలుసుకొని వారికి తోడ్పడ్డారన్నారు. సేవాలాల్ మహారాజ్ చూపిన బాటలో ప్రతి ఒక్కరు నడిచి తండాలలో బంజారాలు మరింత అభివృద్ధి సాధించే దిశగా పనిచేస్తామన్నారు. కార్యక్రమంలో బంజారా నాయకులు రూప్‌సింగ్, భీమ్, శ్రీరామ్, తారాచంద్, మోహన్, బంజారాలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి దశ నుండే బ్యాంకింగ్ రంగంపై అవగాహ కలిగి ఉండాలి

**ప్రజాపక్షం/లక్షెట్టిపేట:** పట్టణంలోని సిఎస్‌ఐ రైడల్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఆర్థిక పరమైన అంశంపై విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు నూతన్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు విద్యార్థి దశ నుండే బ్యాంకింగ్ కు సంబంధించిన ఆర్థికపరమైన అంశాలపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో ఉండే బ్యాంకుల్లో పొదుపు ఖాతాల గురించి, టర్మ్ పాలసీల గురించి, ఫిక్డ్ డిపాజిట్, తదితర భీమాల పథకాల గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ ఎస్.డేవిడ్ పాల్, ఉపాధ్యాయ బృందం, తదితరులు పాల్గొన్నారు.

## వన్నెల్ పాఠశాలకు దాతల విరాళాలు

**ప్రజాపక్షం/నందిపేట్ :** నందిపేట్ మండలంలోని వన్నెల్ (కె) గ్రామంలోని ప్రాథమిక పాఠశాలకు దాతలు ముందుకు వచ్చి తమ వంతు సహకారం అందించారు. నందిపేట్ పట్టణంలో గల ఆనంది ఆసుపత్రి నిర్వాహకులు రెంజర్ల శ్రీకాంత్ పాఠశాలకు కుర్చీల కోసం రూ. 9 వేలు అందజేశారు. అలాగే నలిగింటి సాగర్ రాజు, రవి, మహేశ్, సాగర్ కలిపి స్మార్ట్ టివి. షారుఖాన్ మినరల్ వాటర్‌ప్లాంట్ లను వితరణగా అందజేశారు. వీరికి మండల విద్యాధికారి అవధూత గంగాధర్, పాఠశాల అద్యాపక బృందం అభినందించారు.

## హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నందను కలిసిన బార్ న్యాయవాదులు



**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సూరేపల్లి నందను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం మెమోంటోను అందజేసినట్లు బార్ అసోసియేషన్ అధ్యక్షులు మల్లెపూల జగన్మోహన్‌గౌడ్ తెలిపారు. జస్టిస్ నంద తన కుటుంబ సభ్యులతో కలిసి షిర్డీ సాయిబాబా దర్శనానికి అజంతా ఎక్స్‌ప్రెస్ రైలులో వెళుతూ నిజామాబాద్ రైల్వే స్టేషన్‌లో కొద్దిసేపు ఆగిన ఆమెను బార్ ప్రతినిధి బృందం కలిసారు. జస్టిస్ నంద తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ సభ్యురాలిగా, మధ్యవర్తిత్వం కౌన్సిల్‌గా ఎనలేని న్యాయసేవలందించారని బార్ అధ్యక్షులు జగన్ తెలిపారు. న్యాయ సేవాధికార సంస్థ నిజామాబాద్ జిల్లా కోర్టు ప్రాంగణంలో నిర్వహించిన సదస్సులలో పాల్గొన్న జ్ఞాపకాలను గుర్తు చేశారు. షిర్డీ సాయి ఆధ్యాత్మిక యాత్ర ఫలప్రదం కావలని బార్ ప్రతినిధి బృందం కోరినట్లు చెప్పారు. కలిసిన వారిలో చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ రాజ్‌కుమార్ సుబేదార్, డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ ఉదయకృష్ణ, మహ్మద్ షాదుల్లా, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్స్ ప్రమోద్, గంగోని శుభం, విష్వక్ సేన్, బాలాజీ, సీనియర్ న్యాయవాది ఆశ నారాయణ ఉన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి



**ప్రజాపక్షం/రెబ్బెన:** మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఎం. శ్రీనివాస్ అన్నారు. శనివారం బెల్లంపల్లి ఏరియా కైరిగూడ ఉపరితల గని వద్ద మహిళా బదిలీ వర్కర్లు జనరల్ మజ్దూర్లకు పదోన్నతులు ఉద్యోగాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై జిఎం శ్రీనివాస్ మాట్లాడుతూ సింగరేణిలో ఉన్న పలు హోదా గల ఉద్యోగాలు పదోన్నతుల కాల పరిమితి గురించి వివరించారు.హోదా ఉద్యోగాలపై అవగాహన కల్పించారు. మమిళా బదిలీ వర్కర్లు, జనరల్ మజ్దూర్లు ఎంచుకున్న డెసిగ్నేషన్ల ఉద్యోగాలకు అనుకూలంగా తగిన శిక్షణ అందించడం సంబంధిత ఉద్యోగాలకు పంపించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఓటు జిఎం రాజమల్లు, పిఒ నరేందర్ డిజిఎం ఉజ్వల్ కుమార్, బెహరా పర్సనల్ మేనేజర్ రెడ్డి మల్ల తిరుపతి, డివైపిఎం వేణు సీనియర్ పర్సనల్ మేనేజర్ అధికారి ఎం. శ్రీనివాస్, ఎఐటియూసి నాయకుడు శ్రీనివాస్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## 20న విద్యుత్ కార్మికులు చలో విద్యుత్ సౌధ



**ప్రజాపక్షం/ఆసిఫాబాద్ :** విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ఆర్టిసన్స్ కార్మికుల డిమాండ్స్‌లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తెలంగాణ విద్యుత్ ఆర్టిసన్స్ కన్వర్షన్ జాయింట్ యాక్షన్ కమిటి జిల్లా అధ్యక్షుడు ఆత్రం మారుతి స్పష్టం చేశారు. శనివారం జిల్లా కేంద్రంలోని విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీరింగ్ కార్యాలయ ఆవరణలో ఛలో విద్యుత్ సౌధ గోడ పత్రిక ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో ఇరువై వేల మంది ఆర్టిసన్స్‌లను విద్య అర్హతల ప్రకారం సబ్ ఇంజనీర్లులు, జూనియన్ అసిస్టెంట్లు, జేఎల్‌ఎం, ఆఫీస్ సబ్ ఆర్డినేటర్‌గా కన్వెసన్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో 20న విద్యుత్ సౌధ కార్యక్రమంను చేపట్టినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జేఎసి నాయకులు శ్రీనివాస్, ఏకంబరం, ప్రేమ్ సాగర్, శ్యామ్‌రావు, సతీష్, మధు, తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 30వ తేదీలోగా పనులు పూర్తి చేయాలి



**ప్రజాపక్షం/ కాగజ్‌నగర్ :** ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులను మార్చి 30వ తేదీలోగా పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. శనివారం జిల్లాలోని కాగజ్‌నగర్ మండలంలోని నజ్రూల్ నగర్ నం. 3 ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించి జరుగుతున్న అభివృద్ధి పనులను సందర్శించి అదనపు తరగతి గది నిర్మాణాన్ని పరిశీలించి ఇంజనీరింగ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సంబంధిత అధికారులతో పనుల వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలలో కొసాగుతున్న అభివృద్ధి పనులను మార్చి 30వ తేదీలోగా పూర్తి చేసి వచ్చే విద్యా సంవత్సరానికి పాఠశాలను సిద్ధం చేయాలని తెలిపారు. పాఠశాలలో కాంపోనెంట్ వారీగా సంబంధిత గైడ్ లైన్స్ అందించాలని సెక్టోరియల్ అధికారి అబిద్ అలీని ఆదేశించారు. ప్రధానమంత్రి శ్రీ పథకంలో భాగంగా పాఠశాలలపై ప్రత్యేక దృష్టి సారించాలని, మంజూరైన నిధులను ప్రణాళికాబద్ధంగా ఖర్చు చేసి అభివృద్ధి పనులను పూర్తి చేయాలని తెలిపారు. 10వ తరగతి విద్యార్థుల హాజరు పట్టిన, వారంతపు పరీక్ష ఫలితాలు, ఎస్.ఎ.ఐ పరీక్ష ఫలితాలను పరిశీలించి విద్యార్థులను పరీక్షలకు సంబంధం చేస్తూ హాజరు శాతాన్ని పెంపొందించి వార్షి పరీక్షలలో ఉత్తమ ఫలితాల సాధన దిశగా కృషిచేయాలని తెఇలపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్ మహరాజ్ అందరికీ ఆదర్శప్రాయుడు పోచారం

**ప్రజాపక్షం /బాన్సువాడ :** బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ చూపిన బాట బంజారాలకే కాకుండా అందరికి ఆదర్శప్రాయంగా నిలిచారని రాష్ట్ర వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం బాన్సువాడ మండలంలోని పోచారం, రాంపూర్ తండా గ్రామాలలో సేవాలాల్ జయంతిని పురస్కరించుకొని ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి భోగ్ భండార్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ బంజారా కుటుంబాలలో పుట్టి అన్ని వర్గాల ప్రజల కోసం కృషి చేయడమే కాకుండా, యువతకు, ప్రజలకు ఆయన చేసినసందేశం నాటికి నేటికి అందరికి ఆదర్శప్రాయమని ఆయన అడుగుజాడల్లో నడిచినప్పుడే ఆయనకు మనం ఇచ్చే గొప్ప నివాళి అన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటి ఛైర్మన్ బలరాం నాయక్, హరిసింగ్, మోహన్ నాయక్, కృష్ణారెడ్డి, మోహన్ రెడ్డి, హర్జ్యనాయక్, ప్రకాష్, బన్సీ, శ్రీనివాస్, మోహన్, రవిందర్, తండావాసులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు మెరుగైన విద్యుత్ అందించేందుకు కృషి

**ప్రజాపక్షం/బాన్సువాడ:** రైతులకు మెరుగైన నాణ్యమైన విద్యుత్తును అందించేందుకు కృషి చేస్తున్నామని అందులో భాగంగా పొలం బాట కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు డి.ఈ. ప్రభాకర్ అన్నారు. శనివారం బాన్సువాడ మండలంలోని తిరుమలాపూర్ గ్రామంలో విద్యుత్ శాఖ అధికారులు పొలం బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డి.ఈ. ప్రభాకర్ మాట్లాడుతూ పొలం బాట కార్యక్రమంలో భాగంగా పంట పొలాల్లో వంగి, విరిగిన, నేల కొరిగిన విద్యుత్తు స్తంభాలను గుర్తించి విద్యుత్‌తీగలను సరిచేస్తామన్నారు. నాణ్యమైన విద్యుత్తును అందించేందుకు అనునిత్యంకృషి చేస్తామని రైతులు విద్యుత్ అధికారులకు సహకరించాలన్నారు. కార్యక్రమంలో డి.ఇ. ప్రభాకర్, ఏ.ఈ. అనిల్ కుమార్, లైన్‌మెన్ వెంకటేశ్వర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అడవికి నిప్పు... వన్యజీవులకు ముప్పు

**ప్రజాపక్షం/సిర్పూర్ (టి):** అడవికి నిప్పు పెడితే ఉపేక్షించేది లేదని ఎఫ్ఆర్ఓ ఇక్బాల్ హుసేఉ్సన్ తెలిపారు. సిర్పూర్ (టి) అటవీ రేంజ్‌లో అడవికి నిప్పు పెట్టడం వల్ల అ అడవిజంతువులకు అవసరమైన ఆహారం అగ్నికి ఆహూతి అవుతుందని, అగ్నిలో చిక్కుకుని వన్యజీవులు మరణించిన సంఘటనలు అనేకం ఉన్నాయని తెలిపారు. పెద్దపులి దాడిలో మరణించిన పశువుల యజమానులకు నష్టపరిహారం నగదు ఎఫ్ఆర్ఓ ఇక్బాల్ హుస్సేన్, సెక్షన్ ఆఫీసర్ మోహన్ రావు పశు యజమానులకు నష్టపరిహారం శనివారం రోజున అందజేశారు. చిన్న మాలిని గ్రామానికి చెందిన సుర్పం గన్నుకు రూ. 22 వేలు, అదే గ్రామానికి చెందిన సుర్పం జంగుకు రూ. 27 వేలు, మేడిపెల్లి గ్రామానికి చెందిన సెడంకి భీంరావుకు రూ. 12 వేలు పరిహారం అందజేశారు.

## రేషన్ అక్రమ వ్యాపారులకు సవాల్‌గా మారిన ఆడియో రికార్డు

**ప్రజాపక్షం/సిర్పూర్ (టి) :** సిర్పూర్ (టి) మండలంలోని బియ్యం స్మగ్లర్ల మధ్య జరిగిన సంభాషణ ఆడియో వైరల్‌గా మారింది. ఈ ఆడియోలో అధికారులకు డబ్బులు ఇచ్చినట్లు వారు చర్చించుకున్నారు. అయితే ఈ ఆరోపణల్లో నిజం లేదని, ఒకవేళ డబ్బులు తీసుకున్నట్లయితే అక్రమ రవాణాను అడ్డుకునే ప్రయత్నం జరగకపోతుందని ప్రజలు వ్యాఖ్యానిస్తున్నారు. గతంలో కొన్ని అధికారులు ప్రమేయం ఉండి ఉండవచ్చునని ఊహాగానాలు ఉన్నప్పటికి ప్రస్తుత అధికారులు కఠినంగా వ్యవహరిస్తుండడంతో స్మగ్లర్లు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలుస్తోంది. దీంతో వీరు అధికారులపై తప్పుడు ప్రచారం చేసి వారిని మార్పిడి చేయించేందుకు యత్నిస్తున్నట్లు సమాచారం.

**తప్పుడు ఆరోపణలపై కఠిన చర్యలు**

కౌటాల సీఐ ముత్యం రమేష్ స్పందిస్తూ ప్రజాస్వామ్యంలో ప్రతీ ఒక్కరికి తమ అభిప్రాయాలను వ్యక్తం చేసే హక్కులు ఉంది. కానీ, ఈ హక్కును దుర్వినియోగం చేసే వారిని ఉపేక్షించబోము అని హెచ్చరించారు. అలాగే అక్రమ రవాణాపై సమాచారం ఉంటే పోలీసులకు తెలియజేయాలని, అత్యవసర సమయంలో 100కు డయల్ ఛేయాలని సూచించారు.

# రక్తదానం చేసిన న్యాయమూర్తి, న్యాయవాదులు




**ప్రజాపక్షం/మంచిర్యాల టౌన్ :** కక్షిదారులకు న్యాయం చేయడమే కాదు ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడానికి రక్తదానం చేసి ఆదర్శంగా నిలిచారు మంచిర్యాల జిల్లా న్యాయమూర్తి బోయ శ్రీనివాస్. మంచిర్యాల జిల్లా లీగల్ సర్వీస్ అథారిటి, బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం జిల్లా కోర్టులో ఇండియన్ రెడ్‌క్రాస్ సోసైటీ సహకారంతో రక్తదాన శిబిరంను ఏర్పాటు చేశారు. నిత్యం కోర్టు వ్యవహారాలలో తల మునకలై ఉండే న్యాయమూర్తు, కోర్టు సిబ్బందితో పాటు న్యాయవాదులు కూడా ముందుకు వచ్చి రక్తదాన శిబిరంలో పాల్గొని 40 మంది తమ రక్తంను రెడ్‌క్రాస్ సోసైటీకి అందజేశారు. జిల్లా జడ్జి బోయ శ్రీనివాస్ దంపతులు మొదట రక్తదానం చేసి ఆదర్శంగా నిలువగా అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి నిరోష, జూడిషియల్ ఆఫీసర్లు, కోర్టు సిబ్బందితో పాటు బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయవాదులు కూడా రక్తదానం చేశారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి మాట్లాడుతూ, రక్తదానం చేయడం వల్ల ఎలాంటి ప్రమాదం ఉండదని రక్తదానం చేయడం వల్ల ఆపదలో ఉన్న వారికి రక్తసాయం చేసి ప్రాణ దానం చేసినట్లు అవుతుందన్నారు. యువత ముఖ్యంగా వీలు దొరికినప్పుడల్లా రక్తదానం చేయాలని మన జిల్లాలో తలసేమియా వ్యాధిగ్రస్తులను ఆదుకోవడానికి ఎక్కువ సంఖ్యలో రక్తదానం చేయాలని అన్నారు. ఈ రక్తదాన కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బండవరం జగన్, హైకోర్టు న్యాయవాది అనిష్‌రెడ్డి, న్యాయవాదులు మల్లారెడ్డి, సందాని, నటేశ్వర్, కుమారస్వామి, దత్తాత్రేయ, శ్రీనివాస్, రెడ్‌క్రాస్ సోసైటీ సభ్యులు మహేందర్ పాల్గొన్నారు.

## బంజారాల ఆధ్యాత్మిక మార్గదర్శి సంత్ సేవాలాల్ మహరాజ్..

**ప్రజాపక్షం/ముధోల్:** ముధోల్ మండలంలోని విట్టోలి తండా గ్రామంలో బంజారాల ఆరాధ్యదైవం సద్గురు శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను శనివారం ఘనంగా జరపుకున్నారు.స్థానిక బంజారాల నాయకులు సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి పూజలు నిర్వహించారు.అనంతరం గ్రామంలో ర్యాలీని చేపట్టారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బంజారా జాతికి ఆధ్యాత్మిక మార్గదర్శకుడు శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ అని కొనియాడారు.బంజారాల అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు.సంత్ సేవాలాల్ సమాజం కోసం అనేక సంస్కరణలు చేసి అహర్నిషలు కృషి చేసారని అన్నారు.ఈ కార్యక్రమంలో బైంసా వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రామ్ నాథ్ నాయక్,మాజీ సర్పంచ్ ధూమ్ నాయక్,గ్రామస్థులు,తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ..

**ప్రజాపక్షం/కుంటాల:** మండలంకేంద్రంలోని ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన నాగులపల్లి నాగరావు,ఏనుగందుల గంగాధర్,శికారి గజ్జవ్వ,అలాగే మండలంలోని సూర్యపూర్ గ్రామంలో మాజీ ఉపసర్పంచ్ దొంతుల మల్లేష్ భాదిత కుటుంబాలకు శనివారం ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారాపు పటేల్ పరామర్శించారు.మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.ప్రగడ సానుభూతి తెలిపారు.ఆయన వెంట మాజీ ఎంపిపి అప్క గజ్జారం,నాయకులు జి.వి రమణరావు,వెంకట్రావు,సోమ సత్తయ్య,జక్కుల గజేంధర్,తాటి శివ,కళ్యాణి గజేంధర్,కొండన్నగారి రమణ రావు,మాజీ ఎంపీటీసీ మోహన్ ఒడ్నాల పవన్ తదితరులు ఉన్నారు.

## రోడ్డు భద్రతపై అవగాహన..

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్:** ఆర్టీసీ నిర్మల్ బస్టాండ్ లో డిపోమేనేజర్ ప్రతిమారెడ్డి ఆధ్వర్యంలో రోడ్డు భద్రత పై డిజిటాల్ అవగాహన కార్యక్రమమం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా నిర్మల్ పోలీస్ ఏఎస్పి.ఉపేందర్ రెడ్డి, ఆదిలాబాద్ రీజినల్ మేనేజర్ సొలొమాన్ పాల్గొన్నారు. ఆర్ఎం మాట్లాడుతూ మీరు బస్టాండ్‌లో బస్సు ఎక్కేటప్పుడు దిగేటప్పుడు జాగ్రత్తలు వహించాలని, బైక్ నడిపే వారు, కార్లు నడిపేవారు. విదిగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, నిర్మల్ బస్టాండ్ లో డిజిటాల్ వీడియో లో ప్రసారం చేయిస్తున్నామని ప్రయాణికులు అవగాహన తెచ్చుకోవాలని ఆయన తెలిపారు. నిర్మల్ పోలీస్ ఏఎస్పి మాట్లాడుతూ నూటికి నూరు శాతం ప్రమాదాలు మనవ తప్పిదాలే అని పేర్కొన్నారు. అతివేగంగా అజాగ్రత్తగా వాహనాలు నడపడం వల్లే ప్రమాదాలు జరుగుచున్నాయని తెలిపారు. ఎక్కువగా ప్రమాదాలు బాసర నుండి మంచిర్యాల వెళ్లే హైవే 61లోనే జరుగుచున్నాయని, ఎదుటుగా వస్తున్న వాహనాలను గమనించకుండా ఓవర్ చేయడం వాళ్ళే ప్రమాదాలు జరుచున్నాయని అతివేగంగా వాహనాలు నడిపి కన్నవారికి గుండెకోత మిగిలించవద్దని ఏఎస్ పి.ఉపేందర్ రెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్. ఐ.రాజశేఖర్, అసిస్టెంట్ ఇంజనీర్ ఎమ్.నవీన్ కుమార్, స్టేషన్ మేనేజర్ ఏఆర్ రెడ్డి, ప్రయాణికులు ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

## గిరిజన బిడ్డల ఆరాధ్యదైవం సంత్ సేవలాల్ మహారాజ్

**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి:** గిరిజన బిడ్డల ఆరాధ్యదైవం శ్రీ సంత్ సేవలాల్ మహారాజ్ అని ఎస్టీసెల్ జిల్లా నాయకులు సంతోష్ నాయక్ అన్నారు. శనివారం 286 వ జయంతి సందర్భంగా పూజలు నిర్వహించి మాట్లాడారు. సేవలాల్ మహారాజ్ ఆశీస్సులతో గిరిజన బిడ్డలు అభివృద్ధిలో మరింత పురోగతి చెందారని, బంజారాలకు మార్గం చూపిన ప్రత్యక్ష దైవమన్నారు. సేవలాల్ జయంతి ఇంత పెద్దగా జరుపుకోవడానికి మా బంజారా ఉద్యోగ సోదరులకు అప్షనల్ హాలీడేగా ప్రకించిన తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డి రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డిలకు ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.

## కులజనగణన రిసర్వేను వెంటనే చేపట్టాలి



**ప్రజాపక్షం/మంచిర్యాలటౌన్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కుల జనగణన రిసర్వేను వెంటనే చేపట్టాలని కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం స్థానిక సంస్థలలో , విద్యా ఉద్యోగ ఉపాధి సంస్థలలో బిసి ప్రజలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని మంచిర్యాల జిల్లా బిసి జెఎసి అధ్యక్షుడు వడ్డెపల్లి మనోహార్ డిమాండ్ చేశారు. శనివారం మంచిర్యాల ఐబి చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వద్ద బిసి జెఎసి ఆధ్వర్యంలో రాష్ట్రంలో బిసి కుల జనగణనలో జరిగిన లోపాలను ఎత్తి చూపుతూ నిరసన కార్యకమ్రాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బిసి జెఎసి నాయకులు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికలకు ముందు బిసి ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం రాష్ట్రంలో కుల జన గణనను చేయడం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ చేసిన కుల జనగణను బిసి జెఎసి స్వాగిస్తుందని కానీ ఈ సర్వేలో అనేక రకాలైన లోపాలు ఉండటం వల్ల బిసి ప్రజానీకానికి బాధాకరమని అన్నారు. బిసిల జనాభాను తక్కువగా చూపెట్టడం అంటేనే బిసి ప్రజలను మోసం చేయడం అన్నారు. రాష్ట్రంలో ఉన్న ఎలక్షన్ కమీషన్ రిపోర్టు ప్రకారం ఆధార్‌కార్డులో ఉన్న బిసి ప్రజల రిపోర్టు ప్రకారం ఏ మాత్రం సర్వే రిపోర్టు సరితూగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ, రిసర్వే పేరిట ఎవరైతే ఈ సర్వేలో పాల్గొనని ప్రజలను పాల్గొనడం కోసం ఈ నెల 16 నుండి 28 వరకు అవకాశం కల్పించడం మళ్ళీ అందులో 3.6 శాతం ప్రజలను లెక్కించడం అంటేనే బిసి ప్రజలను మోసం చేయడం జరుగుతుందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కళ్ళు తెరిచి కామారెడ్డి డక్లరేషన్ ప్రకారం స్థానిక సంస్థలలో విద్యా ఉద్యోగ ఉపాధి అవకాశంలో 42 శాతం అవకాశం కల్పిస్తు చట్టబద్ధత చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిసి జెఎసి నాయకులు వెంకటయ్య, తుల మధుసూధన్‌రావు, ఆవిడపు గణేష్, వేముల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాజయోగ సాధనతో మానసిక ప్రశాంతత సాధ్యం



**ప్రజాపక్షం/మంచిర్యాలటౌన్:** రాజయోగ సాధన వల్ల నిత్యం మనం ఎదుర్కొంటున్న అన్ని రకాల సమస్యలను అధిగమిస్తు ప్రశాంతతో పాటు ఆరోగ్యకర జీవితం సాధ్యమవుతుందని ప్రజాపిత బహ్మాకుమారీస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం హైదరాబాద్ ఇంచార్జి శక్తి బహెన్‌జీ వివరించారు. శనివారం మంచిర్యాల పట్టణంలో నూతనంగా ప్రారంభించనున్న బ్రహ్మకుమారీస్ దివ్యదర్శన నిలయం ప్రారంభోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆదివారం ఉదయం మంచిర్యాల ఐబి చౌరస్తా నుండి గిరిజనుల గుస్సాడి నృత్యాల మధ్య పెద్ద ఎత్తున ఊరేగింపు నిర్వహించి హైటెక్‌సిటినందు నూనతంగా నిర్మించిన విద్యదర్శన భవనం ప్రారంభోత్సవంను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గత ముప్పై సంవత్సరాలుగా బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో అనేక ధార్మక, ఆరోగ్య, రైతు స్వగౌరవ సభలు, సామాజిక ప్రగతి కోసం అనేక కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఇంతకాలం అద్దె భవనంలో ధార్మిక సేవలను కొనసాగించగా ఇప్పుడు సొంతభవనంలో భవిష్యత్‌లో మరిన్ని సేవా కార్యక్రమాలు, పండగలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు, ధ్యాన కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహిస్తామని ఇందులో ఎక్కువ సంఖ్యలో ప్రజలు పాల్గొని ఆరోగ్యంతో పాటు ప్రశాంతత పొందాలని కొరారు. ఈ సమావేశంలో వివిధ ప్రాంతాలకు చెందిన బ్రహ్మకుమారీల ఇంచార్జిలు రమా, నిర్మల, రుచి, రాజేశ్వరిలతో పాటు వాణి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వసతిగృహ విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలి..

**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్:** ప్రభుత్వ వసతి గృహాల్లో చదివే విద్యార్థులందరికి నాణ్యమైన చదువుతో పాటు మెరుగైన వసతులను కల్పించాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం రాత్రి పట్టణంలోని ఇంద్రానగర్ లో గల ప్రభుత్వ వెనకబడిన తరగతుల బాలుర కళాశాల వసతి గృహాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా తరగతి గదులు,విద్యార్థుల వసతి గృహాలు,వంటగది,స్టోర్ రూమ్,మరుగుదోడ్లు,రీడింగ్ రూమ్ పరిశీలించారు.విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.వసతి గృహ నిర్వహణకు సంబంధించి అన్ని రకాల రిజిస్టర్లను తనిఖీ చేశారు.విద్యార్థులందరికీ స్వయంగా భోజనాన్ని వడ్డించారు.విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు.విద్యార్థులతో ముచ్చటిస్తూ వారి బాగోగులను తెలుసుకున్నారు.విద్యార్థులందరికీ అన్ని పూటల మెనూ ప్రకారం భోజనం అందించాలని ఆదేశించారు.విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలిగిన వెంటనే ఉపాధ్యాయులకు తెలియజేయాలన్నారు. విద్యార్థులతో మాట్లాడుతూ,ఖచ్చితమైన సమయపాలన పాటిస్తూ చక్కగా చదువుకొని పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అధికారి డి.శ్రీనివాస్,సహాయ వెనుకబడిన తరగతుల అధికారి కె.సత్యనారాయణ రెడ్డి,వసతిగృహ వార్డెన్ యోగేశ్వర్,ఇతర అధికారులు,విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి సౌకర్యం కల్పించాలని వినతి

**ప్రజాపక్షం/ తిర్యాణి :** మండలంలోని మారుమూల ప్రాంతాలకు త్రాగునీరు సౌకర్యాలు కల్పించాలని శనివారం తిర్యాణి తహసీల్దార్ సూర్యప్రకాష్‌కు భార ప్రజాతంత్ర యువజన సమైక్య నాయకులు గుడిసెల కార్తీక్, గేడం టీకానంద్‌లు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ వేసవికాలం సమీపిస్తున్న తరుణంలో మండలంలోని గోవెన, చెలిమెల, కొర్లంక, తదితర గ్రామాలలో నీటి ఎద్దడి నెలకొందని వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు విన్నవించడం జరిగిందన్నారు. కాగా మిషన్ భగీరథ ద్వారా త్రాగునీరు అందించి నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తహసీల్దార్ పేర్కొన్నారు.

# డిఎస్‌సి 2008 అభ్యర్థులకు ధృవపత్రాల పరిశీలన, కౌన్సిలింగ్

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్:** పాఠశాల విద్యాశాఖ సంచాలకుల ఆదేశాల మేరకు డీఎస్సీ 2008 అభ్యర్థులకు నిర్మల్ జిల్లాలో ధ్రువపత్రాల పరిశీలన కార్యక్రమం,కౌన్సిలింగ్ సజావుగా నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా విద్యా శాఖధికారి పి.రామారావు మాట్లాడుతూ జిల్లా మొత్తం 20 మంది అభ్యర్థులు ఎంపిక కాగా,శనివారం రోజు నిర్వహించిన ధ్రువపత్రాల పరిశీలనకు మొత్తం 17 మంది హాజరు అయ్యారు.ఇద్దరు గైర్హాజరు కాగా,ఒకరు నాట్ విల్లింగ్ ఇచ్చారని అయ్యారిన ఆయన తెలిపారు.మొత్తం 17 మంది అభ్యర్థుల ధృవపత్రాలను గెజిటెడ్ అధికారుల ద్వారా పరిశీలింపచేయడం జరిగిందని,కలెక్టర్ అనుమతి మేరకు ఖాళీలను చూపి,కౌన్సిలింగ్ కూడా నిర్వహించి,శనివారం రోజే వారికి అపాయింట్మెంట్ ఆర్డర్ కూడా ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు.డియస్సి 2008 అభ్యర్థులను కాంట్రాక్టు పద్ధతిలో,నిర్దిష్ట వేతనం 31040/తో ఈ సంవత్సరానికి తీసుకోవడం జరుగుతుందని,వారు సంవత్సర కాలానికి అగ్రిమెంట్ బాండ్ కూడా ఇవ్వవలసి ఉంటుందని,ప్రతీ సం.ఇలాగే బాండ్ తీసుకుని,కాంట్రాక్ట్ పద్ధతిలో వారిని కొనసాగించడం జరుగుతుందని ఆయన తెలిపారు.అభ్యర్థులకు 1:1 పద్ధతిలో చూయించిన ఖాళీల నుండి వారు,వారికి నచ్చిన ప్లేస్ ను ఎంపిక చేసుకోవలసి ఉంటుందని ఆయన తెలిపారు.వెంటనే వారికి నియామక పత్రాలు కూడా ఈరోజు అందించడం జరుగుతుందని, వారు రేపు ఆయా పాఠశాలల్లో విధులలో చేరవలసి ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ సూపరింటెండెంట్ లు వెంకటరమణ, శ్రావణి, విద్యాశాఖ సమన్వయకర్తలు రాజేశ్వర్, ప్రవీణ్, నర్సయ్య, పరిశీలన అధికారులు శేఖ్ ఉస్సేన్, విజయకుమార్, అభ్యర్థులు పాల్గొన్నారు.



## షబ్బీర్‌అలీకి జన్మదిన శుభాకాంక్షలు

**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి:** రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీకి 69వ పుట్టిన రోజు సందర్భంగా కామారెడ్డిలో జిల్లా సేవాదళ్ జిల్లా అధ్యక్షులు వైశాక్షి సంతోష్ కలిసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సేవాదళ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేయించారు. కార్యక్రమంలో జాయింట్ సెక్రటరీ అప్సర్, శీలమంతుల రాజు, నూర్ షఫీ సద్దాం పాల్గొన్నారు.

## లోలం అనూషను హత్య చేసిన వినోద్‌ను కఠినంగా శిక్షించాలి

**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :** లోలం అనూషను హత్య చేసిన వినోద్‌ను కఠినంగా శిక్షించాలని సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ భీమ్‌గల్ సబ్‌డివిజన్ కార్యదర్శి బాలయ్య డిమాండ్ చేశారు. ధర్పల్లి గ్రామానికి చెందిన లోలం అనూష (ముదిరాజ్) లోలం నర్సయ్య కూతురు గత 12 సంవత్సరాల క్రితం నుంచి జాన్కంపేట్‌కు చెందిన వినోద్ అనే యువకుడు ప్రేమ పేరుతో అనూషతో ప్రేమాయాణం కొనసాగించాడని తెలిపారు. పెళ్లి చేసుకుంటానని చెప్పటంతో నమ్మిన అనూష అతనికి సర్వసం దారపోసింది అనూషతో వాడుకుని గర్భవతిని చేయటంతో అనూష తనను పెళ్లి చేసుకని ఇంటికి తీసుకెళ్లమని నిలదీయంతో వదిలించుకునే ప్రయత్నం చేశారన్నారు. అం దులో భాగంగా నిరాకరించిన జాన్కంపేట్ వినోద్ ఆయనకు ముందే మరోక అమ్మాయితో పెళ్లి అయినట్టు చెప్పటంతో మోసపోయిన అనూష తాను కుటుంబ సభ్యులకు చెప్పటంతో కులపెద్దలు వినోద్‌ను పిలిపించి గట్టిగా ఆరా తీయటంతో ఆమెకు కొంత డబ్బులను సర్దుబాటు చేస్తానని విషయాన్ని పెద్దగా చేయవద్దని కులపెద్దలను బతిమిలాడటంతో సభ్యుల సమక్షంలో అనూష పూర్తి బాధ్యత తానే చూసుకుంటానని చెప్పటంతో పాటు అనూషకి పుట్టే బిడ్డను ప్రేమగా చూసుకుంటానని చెప్పారన్నారు. ఇంట్లో అనూష తల్లిదండ్రులు లేని సమయంలో అనూషను గొంతు నలిపి చితకబాదుతూ మెట్లపైకి ఈడ్చుకెళ్లి చంపి పైన రూంలో చీర కొంగుతో ఉరి వేసి పారిపోయినట్లు అనూష కొడుకు పోలీసుల సమక్షంలో వెల్లడించినట్లు తెలిసిందని, నర్సయ్య కుటుంబానికి తగిన న్యాయం చేయాలని ప్రేమ పేరుతో నమ్మబలికి కిరాతకంగా ఆడబిడ్డ అనూషను చంపిన మూర్ఖుడు వినోద్‌ను కఠినంగా శిక్షించి మరోక ఆడబిడ్డలకు ఇలాంటి పరిస్థితి రాకుండా చూడాలని కోరారు.

## పిఎల్‌విల ఆధ్వర్యంలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన

**ప్రజాపక్షం/నిజామాబాద్ అర్బన్:** విద్యార్థులుగా న్యాయ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని అప్పుడే సమాజంలో ని అన్ని వర్గాల వారికి న్యాయ సేవలు అందుతాయని సీనియర్ న్యాయ సహాయకులు జీవన్‌రావు అన్నారు. శనివారం స్థానిక జ్యోతిబాపూలే బిసి వెల్ఫేర్ ఉన్నత పాఠశాలలో జిల్లా న్యాయసేవ అధికార సంస్థ అధ్యక్షులు, ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల, జిల్లా సెక్రెటరీ న్యాయమూర్తి పద్మావతి ఆధ్వర్యంలో విద్యార్థులకు భారత చట్టాలపై, విద్యాహక్కు చట్టం, బాల కార్మిక చట్టాలు, బాల్య వివాహాలు మున్నగు చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యాహక్కు చట్టం ద్వారా 6 నుంచి 14 సంవత్సరాల బాల బాలికలకు నిర్బంధ విద్యను ఈ చట్టం కల్పించిందని అన్నారు. విద్యార్థులు సమాజంలోని రుగ్మతలను, సైబర్ క్రైమ్ వంటి విషయాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ సందర్భంగా మరో న్యాయ సహాయకులైన వినీల మాట్లాడుతూ పిల్లలు ఆరోగ్యకరమైన జీవితాన్ని పొందుటకు చేయవలసిన పనులను గురువుల పట్ల గౌరవంగా ప్రవర్తించే పద్ధతులను, బాల్య వివాహాలు వంటివి తమ దృష్టికి వచ్చినట్లయితే వెంటనే టోల్ ఫ్రీ నెంబరు 181 వంటి నెంబర్లకు ఫోన్‌చేసి బాల్య వివాహాలను నివారించవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా సైబ్ క్రైమ్ ఆధారపై వచ్చే సమస్యలకు టోల్ ఫ్రీ, పిల్లలపై లైంగిక వేధింపులకు, వయోవృద్ధులకు సంబంధించిన సమస్యలపై స్పందించటానికి టోల్ ఫ్రీనెంబర్లను, న్యాయ సేవలు పొందటానికై జిల్లా న్యాయ సేవ సాధికార సంస్థ ఆధ్వర్యంలో టోల్ ఫ్రీ నెంబర్లను పిల్లలచే రాయించి, అట్టి విషయాలపై సంపూర్ణ అవగాహన కల్పించారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో మధ్యాహ్న భోజనం, వాష్‌రూంలు తదితర వాటి పరిశుభ్రతను పరిశీలించి సంబంధిత సిబ్బందికి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ సువర్ణ, న్యాయ సహాయకులు ఉమ మహేశ్వరరావు, బోధన, బోధనేతర సిబ్బంది, హాస్టల్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## తర్లపాడ్ ఎస్సీ కాలనీలో తాగునీటి సమస్యకు పరిష్కారం..

**ప్రజాపక్షం/ఖానాపూర్ రూరల్:** ఖానాపూర్ మండలంలోని తర్లపాడ్ గ్రామ ఎస్సీ కాలనీలో కొన్ని రోజుల తరబడి కొనసాగుతున్న తాగునీటి భోరింగు సమస్యకు పరిష్కారం లభించింది.కాలనీ వాసులు అనేక సార్లు గ్రామపంచాయతీ అధికారులకు విన్నపం చేసినప్పటికీ,సమస్య పరిష్కారం కాలేదు.అయితే,ప్రజాపక్షం లో గురువారం ప్రచురితమైన వార్త వలన గ్రామ పంచాయతీ అధికారులు తక్షణ చర్యలు తీసుకుని,భోరింగ్ మరమ్మతులు చేపట్టారు.మరమ్మత్తు పనులను పూర్తి చేయడంతో,కాలనీలో తిరిగి తాగునీటి సరఫరా ప్రారంభమైందనీ ఆనందం వ్యక్తం చేసారు.కొన్ని రోజుల నుండి నీటి కోసం ఇబ్బందులు పడుతున్నా.మాకు ఊరట లభించింది,అని మహిళలు ఆనందం వ్యక్తం చేవారు.స్థానికులు ఇంకా ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా,అధికారులు దీర్ఘకాలిక పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను గ్రామ ప్రజలు కోరుతున్నారు.



## నిరుద్యోగుల సమస్యలు పరిష్కరిస్తా

**ప్రజాపక్షం/ధర్మపురి:** కార్పోరేట్ వ్యక్తులకు కామన్ మ్యాన్‌కు మధ్య జరుగుతున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో సమాజంలోని సమస్యల పట్ల సంపూర్ణ అవగాహన కలిగి ఉన్న తనకు గ్రాడ్యుయేట్ ఓటర్లు మద్దతు పలికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాల్సిందిగా పట్టభద్రుల ఎమ్మెల్సీ బిఎస్పీ అభ్యర్థి పులి ప్రసన్న హరికృష్ణ కోరారు. జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణంలోని ఓ మిని ఫంక్షన్ హాల్‌లో శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గ్రాడ్యుయేట్ ఓటర్లను కలుసుకుని కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ పట్టభద్రుల ఎన్నికల్లో తన అభ్యర్థిత్వాన్ని బలపరచాల్సిందిగా కోరారు. ఈ సందర్భంగా హరికృష్ణ మాట్లాడుతూ సమాజానికి చేతనైన సేవ చేయాలనే సంకల్పంతో అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉద్యోగాన్ని వదులుకుని ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్నానని చెప్పారు. తాను సామాన్య బిసి కుటుంబం నుండి వచ్చానని తన ప్రత్యర్థులు కోట్లాది రూపాయల ఆస్తులు కలిగి కార్పోరేట్ విద్యాసంస్థల అధిపతులని అన్నారు. వారికి సమస్యల పట్ల కనీస అవగాహన లేదన్నారు. గెలిస్తే వారి నేమ్ ప్లేట్‌లో ఎమ్మెల్సీ అక్షరం చేరుతుందన్నారు. అదే తాను గెలిస్తే ఎమ్మెల్సీ పదవిని దైవంలా భావించి పట్టభద్రులు, నిరుద్యోగులు, విద్యారంగ సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ప్రభుత్వంతో ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేసి ఉద్యోగ కల్పన జరిగేలా పోరాడుతానని ప్రసన్న హరికృష్ణ పేర్కొన్నారు. నోట్ల కట్టలకు లొంగకుండా నిజాయితీ, మానవత్వం కలిగి ఉండి సమస్యలపై అవగాహన ఉన్న తనకు పట్టభద్రుల ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి ఆశీర్వదించాలని ప్రసన్న హరికృష్ణ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల శ్రీ చైతన్య కళాశాల కరస్పాండెంట్ ముసిపట్ల రాజేందర్, బిసి సంఘం జిల్లా అధ్యక్షులు నరేష్, న్యాయవాది నరేష్, కడారి శశిధర్, బిళ్లకూరి శేఖర్, ఎల్లాగౌడ్ తదితరులుపాల్గొన్నారు.




## జిల్లా సాయుధ పోలీసు దళాలకు వార్షిక పునశ్చరణ 15 రోజుల శిక్షణ కార్యక్రమం

**ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధి:** వార్షిక పునర్‌ఉచ్ఛరణ మొబిలైజేషన్ శిక్షణ కార్యక్రమాన్ని పురస్కరించుకొని ప్రారంభ పరేడ్‌కు హాజరైన జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో విధులు నిర్వహిస్తున్న 305 మంది ఆర్మ్‌డ్ రిజర్వ్ అధికారులు సిబ్బందికి ఈ రోజు తేది 15.02.2025 నుండి 15 రోజుల పాటు ప్రాథమిక శిక్షణలను గుర్తు చేస్తూ ప్రతి రోజు ఉదయం ఫిజికల్ ట్రైనింగ్ ,ఫైరేడ్, మాబ్ ఆపరేషన్, లాఠీ డ్రిల్ ఆయుధాలపై శిక్షణ నాకాబందిలో పాటించవలసిన మెలకువలు ఇలా మారుతున్న సామాజానికి అనుగుణంగా విధి నిర్వహణలో ఏ విధంగా నడుచుకోవలని వృత్తి రీత్యా నైపుణ్యతపై శిక్షణ తరగుతుల నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ తెలిపారు. దీనితో పాటు ఆర్మ్‌డ్ సిబ్బంది వివిధ కేసులలో నేరస్తులకు న్యాయస్థానం ముందు ప్రవేశపెట్టేటప్పుడు ఏఏ కేసులలో దోషులకు సంకెళ్ళు వేయవచ్చు, విఐపి, వివిఐపి, సెక్యూరిటీ, ఎస్కార్ట్ చేసేటప్పుడు పాటించవలసిన మెలకువలు తదితర అంశాలపై శిక్షణ తరగతులు అందించడం జరుగుతుందన్నారు. అనంతరం సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ అధికారులు సిబ్బంది ప్రతి రోజులు వ్యాయమం, చేస్తూ ఫిజికల్ ,ఫిట్నెస్, కాపాడుకోవాలన్నారు. ఈ 15 రోజుల మొబిలైజేషన్ శిక్షణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి రివార్డ్‌లు ప్రకటించడం జరుగుతుందన్నారు. విధి నిర్వహణలో అంకిత భావంతో పని చేసే ప్రజల మన్ననలుపొందాలని ఎస్పీ సూచించారు. ఈ మొబిలైజేషన్ కార్యక్రమంలో ఏఆర్‌డిఎస్పీ నరేందర్ ,ఆర్‌ఐలు రామరావు ,రాజశేఖర్ రెడ్డి డానియల్ శ్రీనివాస్ రావు ఆర్ఎస్ఐలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆధునాతన పరిశోధన ఆవిష్కరణలను పెంపొందించేందుకు పరిశ్రమలతో అవగాహన

**ప్రజాపక్షం/పటాన్‌చెరు:** పార్మా స్యూటికల్ ,కెమికల్ సైన్సెస్ ఆధునాతన పరిశోధన ఆవిష్కరణలను పెంపొందించే దిశగా గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం యత్నిస్తోంది. ఇందులో భాగంగా నాలుగు దేశ విదేశ కంపెనీలతో అవగాహనా ఒప్పందాలను కుదుర్చుకుంది. ఇండియా చైనాలలో ఉన్న శరకెమికల్ టెక్నాలజీ ఇన్నారా సైంటిఫిక్ విజయ్ రేఖ లైఫ్ సైన్సెస్ రికీ గ్లోబల్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలతో ఈ మేరకు అవగాహన కుదుర్చుకుని ఒప్పందాలపై విడివిడిగా సంతకాలు చేసింది. ఔషధ ఆవిష్కరణ నూతన సూత్రీకరణ (పార్ములేషన్) అభివృద్ధి రసాయన ఆవిష్కరణలపై ప్రత్యేక దృష్టి సారించి పార్మా స్యూటికల్ సైన్సెస్ లో మార్గదర్శక పరిశోధలకు కొత్త అంశాలను సృష్టించడం ఈ సహకారం లక్ష్యం. ఈ భాగస్వామ్యం కింద గీతంలోని మౌళిక సదుపాయాలు ,గ్రంథాలయం వంటి సౌకర్యాలు పరిశ్రమ నిపుణులు వినియోగించుకోవచ్చును అలాగే జ్ఞాన మార్పిడిని మెరుగుపరచడానికి వర్క్‌షాపులను సెమినార్లు, అతిథ్య ఉపన్యాసాలను పరిశ్రమ వర్గాల చేయూతతో ఏర్పాటు చేస్తారు. దీనికి అదనంగా పరిశ్రమ భాగస్వాముల పరిశోధన ప్రయత్నాలకు మద్దతు ఇవ్వడానికి పరీక్ష విశ్లేషణ, సాంకేతిక సంప్రదింపుల వంటి సేవలను గీతం అందిస్తుంది. ఔషధ ఆవిష్కరణ అభివృద్ధి ప్రాజెక్టులతో పాటు విభిన్న ఔషధ లక్ష్యాలతో కూడిన నూతన సూత్రీకరణల పరిశోధన ,అభివృద్ధిపై కలిపి పనిచేయడానికి విద్యా పరిశ్రమ వర్గాలు రెండూ అంగీకరించాయి. ఉభయులు సంయుక్తంగా పరిశోధన ప్రతిపాదనలను సమర్పించి ఆయా సంస్థల నుంచి అదనపు నిధులను పొందేందుకు పరిశోధన దోరవలను మరింత బలోపేత చేయడానికి ఏ ఎంఓయూ ఉపకరించనుంది. నైపుణ్యం ,సాంకేతిక వనరుల మార్పిడి ఆచరణాత్మక శిక్షణ ద్వారా ఆవిష్కరణలను వేగవంతం చేయడానికి ఈ ఒప్పందం తోడ్పడడమే గాక ఔషధ శాస్త్రాలలో అద్భుతమైన పురోగతిని పెంపొందించడానికి సాయపడనుంది. ఈ అవగాహన ఒప్పందాలపై సంతకాలు చేసిన కార్యక్రమంలో ఫార్మసీ డీన్ ప్రొఫెసర్ ,జగత్రన్ దాస్, ప్రిన్సిపాల్ ,ప్రొఫెసర్ జి.ఎస్ కుమార్ ఇతర అద్యాపకులు హాజరు కాగా పరిశ్రమ ప్రతినిధులు డాక్టర్ విజయ్ కుమార్, తట్లూరి డాక్టర్ సంజయ్, మోహతా, డాక్టర్ శరణబసప్ప డాక్టర్ నందన్ కుమార్ తదితరులుప్రాతినిధ్యం వహించారు. కాగా ఈ కార్యక్రమాన్ని గీతం పార్మసీ అధ్యాపకులు డాక్టర్ గటాడి శ్రీకాంత్ సమన్వయం చేశారు. ఈ వ్యూహాత్మక అవగాహన ఒప్పందాలు విద్యా పరిశ్రమలను అనుసంధానించడానికి శాస్త్రీయ నైపుణ్యం ఆవిష్కరణలను పెంపొందించే వాతావరణం ,వ్యవస్థను సృష్టించడానికి గీతం నిబద్ధతకు నిదర్శనం మౌళిక సదుపాయాల మద్దతు పరిశోధన సౌకర్యాలు సహకార శిక్షణ అవకాశాలను సులభతరం చేయడం ద్వారా గీతం దాని పరిశ్రమ బాగస్వాములు ఔషదాలు రసాయన శాస్త్రాలలో క్లిష్టమైన సవాళ్లను పరిష్కరించే ప్రభావంతమైన పరిశోధనలు చేపట్టడానికి సిద్ధంగా ఉన్నారు.

# నైపుణ్య శిక్షణలు మహిళల ఆర్థిక ప్రగతికి మార్గం



**ప్రజాపక్షం/ నర్సంపేట:** నైపుణ్య శిక్షణలు మహిళల ఆర్థిక ప్రగతికి మార్గమని ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ డైరెక్టర్ సిస్టర్ సహాయ అన్నారు. శనివారం ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ వరంగల్ వారి సహకారంతో నర్సంపేట పట్టణంలోని మాతృభూమి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ మోహన్ రావు అధ్యక్షతన సుమారు 60 మంది నిరుపేద మహిళలకు ఉచిత మగ్గం శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా హాజరైన సంస్థ డైరెక్టర్ సిస్టర్ సహాయ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో మహిళలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని మహిళా సాధికారత సాధించడానికి మహిళలకు విద్యా, ఉద్యోగాలతో పాటు స్వయం ఉపాధి మార్గాలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి మగ్గం శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందని కావున దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇప్పటివరకు ఈ సంస్థ ద్వారా సుమారు 1500 మంది మహిళలకు ఉచిత మగ్గం, టైలరింగ్, బ్యూటీషియన్ శిక్షణ ఇప్పించడం జరిగిందన్నారు. వారు వారి కుటుంబాలకు పిల్లల సంక్షేమం కొరకు స్వయం ఉపాధిని ఎంచుకొని ఆర్థిక స్వాలంభనను సాధిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాతృభూమి చారిటబుల్ ట్రస్ట్ వైస్ ప్రెసిడెంట్ వినోద, ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ ప్రాజెక్టు కోఆర్డినేటర్ ఎర్ర శ్రీకాంత్, స్వయంకృషి సంస్థ కార్యదర్శి బెజ్జంకి ప్రభాకర్, ప్రతిభా స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు గిరిగాని సుదర్శన్ గౌడ్, సంస్థ మేనేజర్ అజయ్ కుమార్ తో పాటు ట్రైనర్స్ లక్ష్మి, షరీఫా తదితరులతో పాటు సుమారు 60 మంది మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హాజరైన మహిళలకు మగ్గం సామాగ్రిని అందించారు.

## మృతురాలి కుటుంబానికి బియ్యం వితరణ



**ప్రజాపక్షం/ నర్సంపేట :** నర్సంపేట పట్టణంలోని హనుమాన్ టెంపుల్ దగ్గరలో ఉన్న ల్యాగల భాస్కర్ భార్య అయిన ల్యాగల సుమలత గత కొన్ని రోజుల కిందట క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ మరణించారు. తను కూలి పని చేస్తూ, కుటుంబాన్ని పోషిస్తున్న క్రమంలో భార్య ఆరోగ్యం క్షీణించడంతో తనకున్న ఆస్తి అమ్మి మరి తన భార్యని కాపాడుకోలేకపోయాడు. భాస్కర్‌కు 50కిలో బియ్యాన్ని పిడిఎస్‌యూ నాయకులు అందించారు. ఈకార్యక్రమంలో పిడిఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి గుర్రం అజయ్, నాయకులు సిద్దు, అశోక్, మోబిన్, అమీర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం




**ప్రజాపక్షం/ నర్సంపేట :** విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని, ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు పైసా గణేష్ డిమాండ్ చేశారు. శనివారం నర్సంపేట పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, విద్యార్థులతో మాట్లాడారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో కనీస వసతులు లేక విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్న పరిస్థితి ఉందన్నారు. తాగునీటి సౌకర్యం, మూత్రశాలలు నిర్మించాలని, రాబోయేది వేసవికాలం కాబట్టి విద్యార్థులకు సరిపడా త్రాగునీటి సౌకర్యం కల్పించాలన్నారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో చల్లగా నీరును విద్యార్థులకు అందించడం కోసం చలివేంద్రం ఏర్పాటు చేయాలని అన్నారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన నాణ్యమైన భోజనం అందించకపోవడం వలన విద్యార్థుల కొంతమంది తమ ఇండ్లలో నుంచి లంచ్ బాక్స్ తెచ్చుకుని తింటున్న పరిస్థితి ఉన్నదని, కావున ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా విద్యార్థులకు క్లాస్ రూములలో ఫ్యాన్ల సౌకర్యం కల్పించాలన్నారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో స్కావెంజర్ పోస్టులను నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జయేందర్, ప్రణయ్, వినయ్,సాయి,మణికంఠ,తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా సేవాలాల్ జయంతి

**ప్రజాపక్షం/ నర్సంపేట:** శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి వేడుకలను నర్సంపేట పట్టణంలోని శనివారం ఘనంగా నిర్వహించారు. సేవాలాల్ మహారాజ్ కు పూలమాల తో అలంకరించి,కొబ్బరికాయ, నేవిద్యం సమర్పించారు. డాక్టర్ ఉదయ్ సింగ్, అంగోత్ భద్రయ్య, గుగులోతు రామస్వామి నా యక్, తేజావత్ వాసునాయక్, బోడ గోల్యనాయక్, పూజారి జాటోత్ జెత్ రామ్, బానోత్ శ్యామ్ సింగ్, బోడ పూల్ సింగ్, అంగోత్ వీరన్న, కొర్రరమేష్, అజ్మీరాస్వామి, సుభాష్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సర్కార్ ఇచ్చిన హామీలన్నింటిని అమలు చేయాలి



**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి:** ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని ఏఐకెఎంఎస్ రాష్ట్ర నాయకులు బొమ్మెడ సాంబయ్య డిమాండ్ చేశారు. శనివారం ములుగు జిల్లా కేంద్రంలో ఫిబ్రవరి 20న జరిగే ఛలో హైదరాబాద్ కార్యక్రమం గోడపత్రికలను ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా శనివారం అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకెఎంఎస్ రాష్ట్ర నాయకులు బొమ్మెడ సాంబయ్య, కుర్రి అయిలయ్య సంయుక్తంగా మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యం ఇంటింట సౌభాగ్యం అంటూ తెలంగాణ రాష్ట్ర ప్రజానీకానికి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు మరిచారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేసిన వాగ్దానాలు పద్నాలుగు నెలలు గడుస్తున్న ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్లు తయారయిందన్నారు. నిరంకుశ పాలనకు స్వస్తి చెప్పి తెలంగాణ ప్రజల ఆకాంక్షల మేరకు పూర్తి స్తాయి ప్రజాస్వామిక పాలన అందిస్తామని మాటలకే పరిమితమైందని అన్నారు. కెసిఆర్ పాలనలో దగా పడిన తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అద్దం పట్టే విధంగా కాంగ్రెస్ పాలన చేస్తున్నారని అన్నారు. ఆరు నెలల కాలం గడవకముందే దేశంలో పేరు కలిగిన మేధావి ప్రొఫెసర్ జి హరగోపాల్, ప్రగశీల మహిళా సంఘం పిఓడబ్ల్యూ సంధ్యతో పాటు వందలాది మంది విప్లవ సంస్థ నాయకులను కార్యకర్తలపై కుట్ర కేసులు మోపుతూనే వస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐకెఎంఎస్ నాయకులు ఈశ్వర్ అక్క, రమ, సుధాకర్‌రెడ్డి, శ్రీకాంత్, చిరంజీవి, దాసు, తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణాపై నిఘా

**ప్రజాపక్షం/వెంకటాపురం(నూగూరు):** వెంకటాపురం మండలంలోని చొక్కలా, ఆలుబాక, సురవీడు ఇసుక క్వారీలలో వెంకటాపురం ఎస్ఐ ఆధ్వర్యంలో శనివారం తనిఖీలు నిర్వహించారు. అక్రమ డంపింగ్, జీరో వెహికిల్స్, ఓవర్ లోడింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదేవిధంగా వీరభద్రారం గ్రామం సమీపంలో ఇసుక లారీలను తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో సివిల్, సిఆర్‌పిఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.



## కార్యకర్తలకు అండగా ఉంటా : ఎర్రబెల్లి



**ప్రజాపక్షం/రాయపర్తి:** మండలం మైలారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు లేతకుల మధుకర్ రెడ్డి, వైరు యాకన్న కోలా సంపత్, గబ్బెట అనిల్ శనివారం పోలీసులు అరెస్ట్ చేసి కోర్టు లో హాజరు పర్చారు. ఈ సందర్భంగా వారిని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పోలీస్ స్టేషన్ కి వెళ్లి అరెస్టు అయిన వారిని కలిసి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వం పాలనా చేతకాక ప్రతిపక్షం లోని నాయకులను, కార్యకర్తలను ఇబ్బందుల కు గురి చేసి రాక్షస ఆనందం పొందుతున్నారని అన్నారు. ఇలాంటి చర్యలు మంచిది కాదు అని హెచ్చరించారు. బిఆర్ఎస్ కార్యకర్తలకు అండగా ఉంటానని అన్నారు. బిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి, మండల ఇంచార్జి పల్లా సుందర్ రామ్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మునవత్ నర్సింహా నాయక్, మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, అమ్మి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రంగరాజన్‌పై దాడిని ఖండించిన అర్చకులు



**ప్రజాపక్షం/ఖానాపురం:** రంగారెడ్డి జిల్లా చిలుకూరు బాలాజీ ఆలయం ప్రధాన అర్చకులు రంగరాజన్‌పై దాడి కలకలం రేపుతున్న విషయం తెలిసిందే దీనిపై ఖానాపురంకు చెందని అర్చకులు దాడిని ఖండించారు. ఈ సందర్భంగా ఖానాపురం మండలం బుధరావుపేట శ్రీ భూనీతల వెంకటేశ్వరస్వామి ఆలయ ప్రధాన అర్చకుడు భూహ్యావరపు వేణుగోపాల్ స్వామి మాట్లాడుతూ రంగరాజన్‌పై దాడి చేయడం దుర్మార్గమైన చర్య అన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చూడాలని, ఆలయ అర్చకులకు రక్షణ కల్పించాలని కోరారు. వేదపండితులు, భజన బృందం, ఆలయ భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి తరలిస్తున్న వ్యక్తుల అరెస్టు

### 8.810 కేజీల గంజాయి స్వాధీనం



**ప్రజాపక్షం/ఖానాపూర్:** తక్కువ ధరకు గంజాయిని కొని ఎక్కువ ధరకు విక్రయిస్తున్న వ్యక్తులను పట్టుకున్నట్లు దుగ్గొండి సిఐ సాయి రమణ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు ఖానాపూర్ ఎస్ఐ సిహెచ్ రఘుపతి తన సిబ్బంది కె వీరస్వామి, జె సంతోష్, బి చందర్‌లతో పాటు ఖానాపూర్ శివారులో వాహనాల తనిఖీ చేస్తుండగా, అందాద మధ్యాహ్నం 3గంటల సమయంలో ఒక ప్రయివేట్ వాహనం నుండి ముగ్గురు వ్యక్తులు బ్యాగులు వేసుకొని ఎఫ్‌సిఐ గోడౌన్‌ల వైపు వెళ్తుండగా వారిని గమనించి ఎస్ఐ తన సిబ్బంది వారిని వెంబడించి వారి వివరాలు తెలుసుకోగా హైదారాబాద్‌కు చెందిన అస్వద్, మోహిత్ కుమార్, అమిత్ కుమార్‌లు అని తెలిసి వారి వద్ద ఎండు గంజాయి సుమారు 9 కెజిల వరకు ఉంది అనగా వెంటనే వారిని అదుపులోకి తీసుకొని విచారించగా తాగుడుకి బానిసై ఒరిస్సాలోని బరంపూర్ నుండి బొల్లారంలో ఉంటూ కూలీ పనులు చేసుకుంటున్న వారి ద్వారా గంజాయి త్రాగడం అలవాటయ్యిందని, హైదరాబాద్‌లో గంజాయి రేట్ ఎక్కువగా ఉండడంతో బరంపూర్‌లో తక్కువ రేటుకు దొరుకుతుండడంతో అక్కడ తక్కువ రేటుకు కొని ఇక్కడ ఎక్కువ రేటుకు అమ్ముకుంటున్నారని పోలీసుల తనిఖీల దృష్ట్యా మహబూబాద్ రైల్వే స్టేషన్‌లో దిగి ప్రయివేట్ వాహనంలో వెళ్తుండగా ఖానాపూర్ శివారులో పోలీసుల వాహనాల తనిఖీల్లో భాగంగా వారిని చూసి పారిపోతుండగా పట్టుకున్నట్లు తెలిపారు. వారి వద్ద నుండి రూ.2,20,250 విలువ గల 8.810 కెజిల 5 ప్యాకెట్‌లలోని గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.

## మృతుడి కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల పరామర్శ



**ప్రజాపక్షం/రాయపర్తి:** మండలంలోని ఊకల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మాధవ రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మరణించగా శనివారం వారి చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి, టిపిసిసి మాజీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి నివాళులర్పించికుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు వల్లపు కుమార్, గ్రామ పార్టీ అధ్యక్షులు బూడిద రవి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు చిర్రా మల్లయ్య, మండల నాయకులు పాల శీను, రావుల వెంకటరెడ్డి, చెవు కాశీనాదం, బందపెల్లి బిక్షపతి, ముడిక యాకయ్య, లంకెల ప్రవీణ్ రెడ్డి, మెరుగు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.